విలేకరులు కావలెను
సూర్య దినపత్రికలో పనిచేయుటకు
చంద్రుగొండ, కరకగూడెం, పాల్వంచ రూరల్, ఇల్లందు రూరల్
వివరాలకు : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో : మహమ్మద్ షఫీ
సెల్: 97047 43255

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
సోమవారం 02, మార్చి 2026

# రాములోరి పెళ్లి ఏర్పాట్లు
## భక్తులు మెచ్చేలా ఉండాలి

- రాముని పెండ్లికి ఈ ఏడాది భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉంది.
- భద్రాచలం పుణ్యక్షేత్రంలో స్వామివారి పెళ్లి అంగరంగ వైభవంగా జరగాలి
- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి భక్తులకు ఎక్కడా ఇబ్బందులు కలగవద్దు బాధ్యత అధికారులదే...
- భక్తులకు టిక్కెట్లు అందుబాటులో ఉండాలి.. తలంబ్రాల పంపిణీకి 80 కౌంటర్లు- లడ్డూల పంపిణీకి 20 కౌంటర్లు... ప్రతిరోజు లక్షన్నర లడ్డూలు భక్తులకు అందించేలా ఏర్పాట్లు....
- రాష్ట్రరెవిన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి....

2 లో..




భద్రాచలం ఆర్ సి సూర్యా (మేజర్ న్యూస్)– దక్షిణ అయోధ్యగా విరజిల్లిన భద్రాచలం పుణ్యక్షేత్రం లో రాముడు నడయాడిన ప్రాంతం భారతదేశానికి తలమానికమని అటువంటి రాముడి కళ్యాణానికి దేశ విదేశాల నుంచి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉందని కనుక భక్తులు మెచ్చేలా ఏర్పాట్లు ఉండాలని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులకు ఆదేశించారు.

# వెలుగు మట్ల బాధితులలో అర్హులకు అండగా ఉంటాం

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- మార్చి 15 నాటికి వెలుగుమట్ల బాధితులలో అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు
- వెలుగుమట్ల భూదాన్ బాధితులతో చర్చించి మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి పొంగులేటి



5 లో..



# ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా


- రాష్ట్ర మంత్రులు తుమ్మల, పొంగులేటి, స్థానిక ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ల సహాయ సహకారంతో 16వ వార్డుని అభివృద్ధి చేస్తా
- నాపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రతి ఓటరుకు అన్నలా, తమ్ముడిలా, కొడుకు లా తోడుంటా 16వ వార్డు పుర కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు

2 లో..



కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 1 : తన పై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు 16వ వార్డు పుర కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు. వార్డులో ప్రధాన సమస్యలైనటువంటి త్రాగునీరు, డ్రైనేజీ, అంతర్గత రహదారుల నిర్మాణంలో రాష్ట్ర మంత్రులు తుమ్మల, పొంగులేటి, స్థానిక ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి దయానంద్ ల సహాయ సహకారం తీసుకుని 16 వ వార్డుని అభివృద్ధిల్లో పరుగులు పెట్టిస్తానన్నారు.

# ఇసుక ట్రాక్టర్ బోల్తా ఇంటర్ విద్యార్థి మృతి



2 లో..



## అశ్వారావుపేటలో
# అధికారుల మొద్దునిద్ర

- వీధి కుక్కల దాడిలో జనం విలవిల!
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న యంత్రాంగం
- పట్టణంలో కుక్కల స్వైరవిహారం
- ఫిబ్రవరిలోనే 75 మందికి పైగా
- బాధితులు పట్టింపు లేని అధికారుల తీరుపై ఆగ్రహం



2 లో..



అశ్వారావుపేట ఆర్ సి, సూర్య ( మేజర్ న్యూస్) – పట్టణంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ మితిమీరిపోతోంది. గత కొద్ది రోజులుగా కుక్కలు గుంపులుగా చేరి పాదచారులపై దాడి చేస్తుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.

# రాములోరి పెళ్లి ఏర్పాట్లు భక్తులు మెచ్చేలా ఉండాలి



భద్రాచలం పుణ్యక్షేత్రంలో రాముడి కళ్యాణం, పట్టాభిషేకం అంగరంగ వైభవంగా జరిపించాలని, సంబంధిత అధికారులు సమన్వయవంతో పనిచేసి భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా భక్తులు నిశ్చల ఏర్పాట్లు చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని మంత్రి సూచించారు..ఆదివారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం, పట్టాభిషేకం మహోత్సవాల నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో మంత్రి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ, రాముల వారి కళ్యాణానికి తెలంగాణ ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి, వివిఐపీలు సైతం రాములో రి పెళ్లి చూడడానికి వస్తున్నారని, కనుక యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఎక్కడ లోటుపాటులు జరిగిన వారిపై వేటు తప్పదని హెచ్చరించారు.. వీఐపీలకు, భక్తుల రాకను దృష్టిలో పెట్టుకొని అందుకు తగ్గట్లు అన్ని ఏర్పాట్లు చేయాలని, ఈనెల 27 న, రాములూరి పెండ్లి,28న, మహా పట్టాభిషేకం... చూడడానికి వచ్చే భక్తులకు స్వామి వారి టికెట్లు అందుబాటులో ఉంచాలని, స్వామివారి తలంబ్రాలు, ప్రసాదాలు పంపిణీకి ప్రత్యేక కౌంటర్లు, అత్యవసర చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన ఆయన సూచించారు.. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 50 బెడ్లు, ప్రత్యేక వార్డు, పర్ణశాలతో కలుపుకొని 13 మెడికల్ క్యాంపులు, మెడికల్ ఆఫీసర్లు సిబ్బంది మందులు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. కళ్యాణ మండపాన్ని 26 సెక్టార్లుగా విభజించి ప్రతి సెక్టార్ కు ప్రత్యేక అధికారులను నియమించాలని, భక్తులకు మంచినీరు, మజ్జిగ పాకెట్లు, విఐపి సెక్టర్ మొదలుకొని భక్తులకు మంచినీళ్లు టాప్స్ ఏర్పాటు చేయాలని, పార్కింగ్ ప్రదేశాలతో పాటు ఏడు చోట్ల భద్రాచలం పట్టణంలో డ్రమ్ములు ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ ద్వారా మంచినీటి సౌకర్యం కల్పించాలని, అన్ని శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, కరకట్ట ప్రదేశం నుండి కళ్యాణం జరుగు స్టేడియం, భద్రాచలం పట్టణం, దేవాలయం పరిసరాలలో ఎప్పటికప్పుడు శుభ్రం గా ఉండాలని, గ్రామపంచాయతీ లేబర్ ను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. స్వామివారి తలంబ్రాలు పంపిణీకి 80 కౌంటర్లు, లడ్డూలు సరఫరాకు 20 కౌంటర్లు, ప్రతిరోజు లక్షన్నర లడ్లు, భక్తులకు అందించేలా చర్యలు తీసుకావాలని, ఆదేశించారు..ఈ సంవత్సరం భక్తులకు తలంబ్రాలు ప్రసాదాలు కొరత లేకుండా చూడాలని అన్నారు. గ్రామపంచాయతీ సహకారంతో రోడ్డు శుభ్రంగా ఉండేలా చూసుకొని ములుగు రోడ్డు నుండి భద్రాచలశీ వచ్చే అన్ని అప్రోచ్ రోడ్లకు ప్యాచ్ వర్క్ చేయించాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు. కళ్యాణము, పట్టాభిషేకం అయిపోయే వరకు విద్యుత్ సమస్య రాకుండా చూసుకోవాలని, సారపాక నుండి భద్రాచలం పట్టణంలో పూర్తిస్థాయిలో విద్యుత్ వెలుగులు వెదజల్లేలా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. అవసరమైతే 500 కెపాసిటీ గల కెవి టు జనరేటర్ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. భక్తులు గోదావరి లోకి వెళ్లకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేయాలని, రిస్క్ బోట్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని, స్త్రీలు బట్టలు మార్చుకునే షెల్టర్లు ఏర్పాటు చేయాలని, పర్ణశాలలో కూడా భద్రాచలంలో చేసిన విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని ఇరిగేషన్ శాఖ వారికి ఆదేశించారు. టిఎస్ఆర్టిసి ద్వారా భక్తులకు ఉదయం నుంచే కళ్యాణమండపం వచ్చే విధంగా బస్సులు నడిపించాలని అన్నారు. కళ్యాణము పట్టాభిషేకం అయిపోయే వరకు భద్రాచలంతో పాటు సారపాక ఏటపాకలలో ఉన్న బార్ షాపులు అన్ని మూయించాలని, భద్రాచలం కు వచ్చే ప్రతి వాహనమును క్షుణ్ణంగా పరిశీలించాలని ఎక్సైజ్ శాఖ వారికి ఆదేశించారు. భద్రాచలం వచ్చే భక్తులకు రవాణా సౌకర్యం అన్ని రూట్లలలో బస్సులు తిరిగేలా చూడాలని అలాగే లాడ్జిల యజమానులు భక్తుల నుండి అధిక చార్జీ వసూలు చేయవద్దని, భద్రాచలం సబ్ కలెక్టర్ ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని అన్నారు. పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని అన్నారు. భద్రాచలంకు వచ్చే భక్తులకు స్వచ్ఛంద సంస్థలు పలు రకాల దాతలుసైతం ముందుకు వచ్చి సహకరించాలని తెలిపారు.. హోటల్, రోడ్ల పైన దొరికే తినుబండారాలు నాసిరకంగా ఉండకుండ ఫుడ్ ఇన్ స్పెక్టర్ తనిఖీలు చేపట్టాలని సూచించారు.. అగ్నిమాపక శాఖ ద్వారా ఫైర్ ఇంజన్లు కళ్యాణ మండపం మొదలుకొని ముఖ్యమైన కూడళ్లలో అందుబాటులో ఉంచి పట్టణం మొత్తం పహారా కాస్తూ ఉండాలని అన్నారు. సుధీర ప్రాంతాలనుండి వచ్చే భక్తులకు సరైన సమాచారం అందించుటకు సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట, ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, దేవస్థానం ఈవో దామోదర్ రావు, సర్పంచ్ పునేం కృష్ణ,మోటార్ వెహికల్ భద్రాచలం యూనిట్ అధికారి సంగ శీ వెంకట పుల్లయ్య, అన్ని శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

**-జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో ఇఫ్తార్**




కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ )-కొత్తగూడెం పట్టణంలోని మధుర బస్తీలో ఆదివారం సాయంత్రం జమాతే ఇస్లామీ హింద్ కొత్తగూడెం శాఖ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరై, ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి, సోదరభావానికి నిలువుటద్దాలని, అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి పండుగలు జరుపుకోవడం సంతోషదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జమైత్ ఇస్లామీ హింద్ నాయకులు, మైనార్టీ సంఘాల ప్రతినిధులు జహంగీర్, నయీం ఖురేషి, అబిద్ హుస్సేన్, దస్తగిరి, తాజుద్దీన్'లతో పాటు ప్రముఖ నాయకులు ఎర్ర లింగేశ్వర్, మద్దెల శివకుమార్, జర్పుల ఉపేందర్ తదితరులు ఈ వేడుకలో పాలుపంచుకున్నారు.



## అనునిత్యం ప్రజా శ్రేయస్సే జూపల్లి ధ్యేయం

**-సమస్యలపై స్పందన...**

**-సమర్ధ నాయకత్వం సత్వర సమస్యల పరిష్కారం**

అశ్వారావుపేట టౌన్ సూర్య మేజర్ న్యూస్)- ఒకటో వార్డులో ప్రజల సమస్యల పరిష్కారానికి మున్సిపాలిటీ చైర్ పర్సన్ జూపల్లి శశికళమ్మ ముందుండి నాయకత్వం వహిస్తూ సమస్యలు తెలుసుకుని వెంటనే చర్యలు చేపడుతున్నారు. ప్రజల ఇబ్బందులు తొలగించడమే లక్ష్యంగా ప్రతి అంశాన్ని దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.వైస్ చైర్ పర్సన్ జూపల్లి రమేష్ బాబు ప్రజలతో కలిసి సమస్యల పరిష్కారానికి కదిలి అధికారులతో సమన్వయం చేస్తూ సెలవుదినాన కూడా సేవలందించారు. ముఖ్యంగా విద్యుత్ సమస్యలపై వెంటనే స్పందించి విద్యుత్ శాఖ అధికారులతో స్వయంగా చరవాణి ద్వారా మాట్లాడి సమస్యను పరిష్కరించడం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది.ఒకటో వార్డు కౌన్సిలర్ అభ్యర్థి దేరంగుల ప్రసాదు కూడా ప్రజల సమస్యలపై నువ్వు సైతం అంటూ ముందుకొచ్చి ప్రజలతో కలిసి సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా కృషి చేస్తున్నారు. ప్రజల మధ్య ఉండి సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.మాటలకే కాదు... పనులకే ప్రాధాన్యం..ప్రజల కోసం ఎప్పుడూ ముందుండే నాయకత్వానికి ప్రజలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.



## ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ప్రజా సేవను పదవిగా కాకుండా బాధ్యతగా భావిస్తున్నానని ఆయన వ్యాఖ్యానించారు.ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పై దృష్టి సారిస్తూ త్రాగునీటి కొరత, డ్రైనేజీ వ్యవస్థ లోపాలు, అంతర్గత రహదారుల వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటానని తెలిపారు ఇవి కేవలం సౌకర్యాల సమస్యలు మాత్రమే కాకుండా ప్రజల ఆరోగ్యం, జీవన ప్రమాణాల పై నేరుగా ప్రభావం చూపే అంశాలుగా ఆయన విశ్లేషించారు. అందువల్ల వీటి పరిష్కారానికి తక్షణ చర్యలు అవసరమని స్పష్టం చేశారు.రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్థానిక ఎమ్మెల్యే డా. మట్టా రాఘవయి దయానంద్ సహాయ సహకారంతో వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ఆయన తన ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్థాయిలో సమన్వయం ఉంటే అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. అధికార యంత్రాంగంతో సమన్వయం, ప్రజల సూచనలు, ద్వారా వార్డులో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.తన గెలుపు కోసం శ్రమించిన 16వ వార్డు ఓటర్లను ఎప్పటికీ మర్చిపోనని, వారితో అన్నలా, తమ్ముడిలా, కొడుకులా మమేకమై ఉంటానని రాంబాబు అన్నారు. ప్రజల సమస్యలు తన సమస్యలుగా భావించి పరిష్కార మార్గాలు అన్వేషిస్తానని ఆయన స్పష్టం చేశారు. రాంబాబుకి ప్రజా సమస్యలపై స్పష్టమైన అవగాహన, అభివృద్ధి పై దృఢ సంకల్పం, నాయకత్వ సమన్వయం, ప్రజలతో సన్నిహిత సంబంధం వంటి అంశాలు ప్రతిఫలిస్తున్నాయి. ఎన్నికల హామీలను కార్యరూపంలోకి తీసుకురావడం ద్వారా మాత్రమే ప్రజల విశ్వాసానికి తగిన ప్రతిఫలం ఇవ్వగలననే భావన ఆయన మాటల్లో స్పష్టంగా కనిపిస్తోంది.

## అశ్వారావుపేటలో అధికారుల మొద్దునిద్ర



ఫిబ్రవరి నెలలోనే సుమారు 75 మంది కుక్కల కాటుకు గురయ్యారంటే ఇక్కడ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇంత జరుగుతున్నా, సంబంధిత అధికారులు మాత్రం కనీస నివారణ చర్యలు చేపట్టకుండా కాలయాపన చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.-నియంత్రణ చర్యలు శూన్యం.. అధికారుల నిర్లక్ష్యమే కారణం వీధి కుక్కల సంఖ్యను అదుపు చేయడంలోనూ, వాటికి సంతాన నిరోధక శస్త్రచికిత్సలు (ఏబిసి) చేయించడంలోనూ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. నిధులు ఉన్నా, ప్రణాళికలు ఉన్నా క్షేత్రస్థాయిలో అమలు చేయకపోవడం వల్ల కుక్కల సంతతి పెరిగి, అవి జనంపై పడుతున్నాయి. అధికారుల ఉదాసీనత వల్లే సామాన్యులు ప్రాణాపాయ స్థితిలోకి వెళు న్నారని పట్టణ వాసులు మండిపడుతున్నారు.

**-వీధుల్లో అడుగుపెట్టాలంటేనే హడల్.. కంటిమీద కునుకు లేని జనం**

ప్రధాన రహదారుల నుంచి గల్లీల వరకు కుక్కలు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. చిన్నారులు, వృద్ధులు ఒంటరిగా బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల పట్టణం ఇప్పుడు 'కుక్కల అడ్డా'గా మారిందని, రాత్రి వేళల్లో ప్రయాణించడం అసాధ్యంగా మారిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-బాధ్యత ఎవరిది..? అధికారుల మౌనం వెనుక మర్మమేమిటి?**

75 మందికి పైగా కుక్కల కాటుకు గురైనప్పటికీ, అధికారులు కనీసం ఆయా ప్రాంతాల్లో పర్యటించకపోవడం, కుక్కలను పట్టుకునే ప్రయత్నం చేయకపోవడం విచారకరం. జనం ప్రాణాలతో చెలగాటమాడుతున్నా యంత్రాంగం ఎందుకు మౌనంగా ఉందో అర్థం కావడం లేదని స్థానికులు నిలదీస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి కుక్కలను అరికట్టకపోతే పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.అశ్వారావుపేట పట్టణ ప్రజల రక్షణను గాలికొదిలేసిన అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా నిద్ర మత్తు వీడి, పెను ప్రమాదాలు జరగకముందే అధికారులు మేల్కొని కుక్కల బెడద నుండి పట్టణాన్ని విముక్తం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఇసుక ట్రాక్టర్ బోల్తా ఇంటర్ విద్యార్థి మృతి

చింతకాని సూర్య మేజర్ న్యూస్: తిమ్మినేనిపాలెం మున్నేరు నుండి ఇసుక అక్రమ రవాణా చేస్తూ నాగులవంచ వద్ద మరొక వాహనాన్ని ఓవర్టేక్ చెయ్యబోయి ఆదివారం తెల్లవారుజామున ట్రాక్టర్ బోల్తా కొట్టి న ఘటనలో ట్రాక్టర్ డ్రైవ్ చేస్తున్న ఇంటర్ విద్యార్థి శ్రీరాం (17) అక్కడికక్కడే మృతి చెందాడు.మృత విద్యార్థి శ్రీరాం బోనకల్ మండల పరిధిలోని గార్లపాడు వాసిగా గుర్తించారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టరం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చింతకాని పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ముస్లిం మైనార్టీల అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యం

**- రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**
**-కొత్వాల దంపతులను సన్మానించిన ముస్లిం మైనార్టీ నాయకులు**

పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్)- ముస్లిం మైనార్టీల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం అనీ, మైనారిటీలు ఎల్లప్పుడూ కాంగ్రెస్ కే మద్దతు తెలుపుతున్నారని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.ఇటీవల కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పాత పాల్వంచ 46వ డివిజన్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించిన కొత్వాల



విమలాదేవి,ఆమె భర్త కొత్వాల శ్రీనివాసరావులను ఆదివారం ముస్లిం మైనార్టీ నాయకులు శాలువా, పూలదండలతో ఘనంగా సన్మానించారు.పాత పాల్వంచ ముస్లిం (జెండాల) బజార్‌లో జరిపిన సన్మాన సభలో కొత్వాల మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలు ఎల్లప్పుడు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటున్నారన్నారు.ముస్లింల ఆర్థికాభివృద్ధి కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ దే అనీ అన్నారు. ముస్లింల సమస్యల పరిష్కారానికై తన వంతు కృషి చేస్తానని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కాంగ్రెస్ ఇంచార్జి వాసుమల్ల సుందర్ రావు, ముస్లిం మైనార్టీ పెద్దలు షేక్ ఖాజామియా, సయ్యద్ యాకుబ్, సయ్యద్ కరీం, షేక్ అజ్మత్ అలీ, షేక్ యాకుబ్ అలీ, షేక్ షాకీర్, షేక్ బల్లు, షేక్ ఖాసీం అలీ, షేక్ యాకుబ్, షేక్ నజీర్, షేక్ మదార్ సాబ్, మహ్మద్ కలీముల్లా, షేక్ బాబా మియా, సయ్యద్ వజీర్, షేక్ గుమ్ము, కాంగ్రెస్ నాయకులు మసనం శరత్, కరుకుల సతీష్, చిన్న పండు, డ్వాక్రా మహిళలు, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు పెద్దపీట... బీసీ కొత్తూరకి నవోదయ మహర్దశ

**బిజీ కొత్తూరులో రూ.80 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాల విద్యాలయం**

అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)-అశ్వాపురం మండలానికి విద్యా రంగంలో ఒక కీలక మైలురాయి చేరింది. నెల్లిపాక రెవెన్యూ పరిధిలోని బిజీ కొత్తూరులో సుమారు 33 ఎకరాల విస్తీర్ణంలో నవోదయ పాఠశాల నిర్మాణానికి భూసేకరణ లో ఈ ప్రాజెక్టు చేపట్టబడింది.కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సుమారు రూ.80 కోట్ల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేలా ఈ విద్యాసంస్థను నిర్మిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతమైన పినపాక నియోజకవర్గంలో ఉన్నత విద్యకు కొత్త దిశను చూపించే ఈ నవోదయ పాఠశాల గిరిజన గ్రామాల విద్యార్థులకు ఎంతో మేలు చేయనుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మొండికుంట గ్రామపంచాయతీ పరిధిలో నిర్మితమవుతున్న ఈ విద్యాలయం, విద్యార్థులకు ప్రశాంతమైన మరియు కాలుష్యరహిత వాతావరణాన్ని అందించనుంది. దక్షిణ దిశలో ఎత్తైన గుట్టలు మరియు కాకతీయుల కాలం నాటి తుమ్మల చెరువు (సుమారు







1600 ఎకరాలు)ఉత్తర దిశలో సీతారామ ప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషన్ పంపు హౌస్, పడమర వైపున రైల్వే మార్గం చుట్టూ పచ్చిక బయళ్లు, పంట పొలాలు మరియు సమృద్ధిగా గ్రీనరీ ఈ ప్రకృతి సౌందర్యం మధ్యన విద్యాలయం ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు స్వచ్ఛమైన గాలి, నీరు మరియు ప్రశాంత వాతావరణం లభించనుంది.కొత్తగూడెం -- మణుగూరు ప్రధాన రహదారికి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఈ నిర్మాణం జరుగుతోంది. రహదారి, రైల్వే వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండటం ఈ ప్రాజెక్టుకు



మరింత ప్రత్యేకతను తీసుకువస్తోంది.ఈ నిర్మాణ బాధ్యతలను(ఎన్‌బీసీసీ) నేషనల్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కార్పొరేషన్ సంస్థకు అప్పగించారు. దేశవ్యాప్తంగా అనేక కీలక నిర్మాణాలు చేపట్టిన ఈ సంస్థ ఆధ్వర్యంలో నవోదయ పాఠశాల నిర్మాణం వేగంగా కొనసాగుతోంది.అశ్వాపురం మండలంలో జాతీయ స్థాయి విద్యాసంస్థ ఏర్పాటవడం గర్వకారణమని విద్యావేత్తలు, రాజకీయ నాయకులు మరియు స్థానిక ప్రజలు అభినందనలు తెలియజేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నత విద్యకు ఎదురవుతున్న సమస్యలకు ఇది సమాధానంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ నవోదయ పాఠశాల ద్వారా గ్రామీణ మరియు గిరిజన విద్యార్థులకు నాణ్యమైన, ఉచిత మరియు సమగ్ర విద్య అందుబాటులోకి రానుండడం ప్రాంత అభివృద్ధికి కొత్త దశను ఆరంభించనుంది.

# జర్నలిస్ట్ కప్ బిటిపిఎస్ కైవసం



**-రన్నర్స్ గా.. ఏడూళ్ల బయ్యారం పోలీస్**

మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య(మేజర్ న్యూస్)- పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా ఎల్చిరెడ్డిపల్లి క్రికెట్ మైదానంలో నిర్వహించిన జర్నలిస్ట్ కప్ ను భద్రాద్రి పవర్ ప్లాంట్ జట్టు కైవసం చేసుకుంది. ఫైనల్ మ్యాచ్‌లో బిటిపీఎస్ జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచింది. ప్రతిష్టాత్మక పోటీలో పోలీస్ జట్టు చివరి వరకు పోరాడి రన్నర్స్ గా నిలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన బిటిపీఎస్ జట్టు నిర్ణీత 8 ఓవర్ల లో 82 పరుగుల భారీ స్కోరు నమోదు చేశారు.బిటిపీఎస్ జట్టులో వెంకట్ 46 పరుగులు ఓపెనర్ గట్ల నవీన్ 26 పరుగులు చేయడంతో భారీ స్కోర్ చేసింది. లక్ష్య ఛేధనకు దిగిన పోలీస్ జట్టు ఆరంభంలోనే వికెట్లు కోల్పోయినా,మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్లు పోరాటపటిమ ప్రదర్శించారు. టోర్నమెంట్ ముగింపు సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కీసర సుధాకర్ రెడ్డి అతిదులతో కలిసి విజేతలకు బిటిపీఎస్ జట్టుకు రన్నరప్‌గా నిలిచిన పోలీస్ జట్టుకి ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గత పన్నెండు సంవత్సరాలుగా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ టోర్నమెంట్ కి సహాయ సహాకారాలు అందించిన ప్రజాప్రతినిధులు,అధికారులుజర్నలిస్టులందరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ క్రీడాపోటీల ద్వారా స్నేహభావాన్ని పెంపొందించడమే తమ ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. జర్నలిస్టులు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ఈ టోర్నమెంట్ లో పాల్గొనడం టోర్నమెంట్ ప్రత్యేకత అని తెలిపారు. ఈ టోర్నమెంట్ లో ప్రథమ బహుమతిని మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పోస్ట్ వెంకటరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు పగడాల సతీష్ రెడ్డి స్పాన్సర్ చేయగా, ద్వితీయ బహుమతిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం స్పాన్సర్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు బూర శంకర్, బిల్లా నాగేందర్, ముక్కు మహేష్ రెడ్డి, సనపా భరత్, కొంపెల్లి సంతోష్, బుయ్యవరపు భాస్కర్ గంగిరెడ్డి సతీష్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.



## అరెం ప్రశాంత్ కు సన్మానం



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)- ఒకటో డివిజన్ కార్పొరేటర్ సిరపు సుగుణ రెడ్డి ఆధ్వర్యంలో అరెం ప్రశాంత్ ని ఘనంగా సత్కరించి, సన్మానించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం రామచంద్రాపురం (గుడిపాడు) గ్రామంలో ప్రతి పురాతమైన ఆలయం కాకతీయ కాలంనాటి విశిష్ట చరిత్ర కలిగిన శ్రీ మోక్ష వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ అభివృద్ధికి పునర్నిర్మాణం ప్రయత్నంలో భాగంగా శ్యామల గోపాలన్ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ చైర్మన్ నల్లా సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ మోక్ష వేంకటేశ్వర స్వామి దేవస్థాని పునర్నిర్మానంతో అద్భుతంగా నిర్మించి మోక్షం కలిగించి యావత్ హిందూ భగవత్ బంధువులందరికీ స్వామి వారి దర్శన భాగ్యాలు కలగాలని విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఆలయ అభివృద్ధి కోసం కృషి చేసినందుకు నా ప్రయత్నానికి ఒకటో డివిజన్ కార్పొరేటర్ సిరపు సుగుణ రెడ్డి ఆధ్వర్యంలో చిరు సత్కారం తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో గల్లా శోభన్ బాబు, బాడిశ శంకర్ రావు, న్యూస్ రిపోర్టర్ చంద్ర నరసింహారావు, కేశపోయిన కోటేశ్వరావు, కోరగట్టు వెంకటనారాయణ, పత్యాం సురేష్, పావని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ అమరవీరులకు నివాళులు

పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)- స్థానిక కొత్తగూడెం భద్రాద్రి జిల్లా పాల్వంచ



అంబేద్కర్ సెంటర్ నందు మాదిగ అమరవీరులకు నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కో కన్వీనర్ వంగూరి రామ్మూర్తి మాదిగ మాట్లాడుతూ ఉద్యమ విజయం మాదిగ అమరులకు అంకితం. మూడు దశాబ్దాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగినటువంటి ఉద్యమ ఘట్టాలలో విరోచితమైన పోరాటపాత్రను పోషించి వర్గీకరణ కోసం తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి నేలరాలిన మాదిగ ఉద్యమ అమర వీరులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కమిటీ ఉద్యమ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంగాపురి శ్రీను మాదిగ మాదిగ మహిళా జిల్లా నాయకురాలు వేల్పుల సూర్యవాణి. చికాకుల ధనలక్ష్మి. పాతకోటి ప్రసాద్. చిలుముల లక్ష్మయ్య. కొత్తపల్లి పవన్. కొప్పుల నరసింహారావు. కొత్తపల్లి కిరణ్. సంపత్. రాజు. తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నేత తాండ్ర లక్ష్మీనారాయణకు ఘన నివాళి

ఇల్లందుఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్)- ఇల్లందు మాజీ వైస్ ఎంపీపీ, సిపిఐ నేత తాండ్ర లక్ష్మీనారాయణ శనివారం ఉదయం అనారోగ్య కారణంతో ఉస్మానియా హాస్పిటల్ లో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, తాండ్ర లక్ష్మీనారాయణ పార్థివదేహాన్ని ఆదివారం సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె. సారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, పట్టణ మండల కార్యదర్శులు బాస శ్రీనివాసరావు, బొప్పిశెట్టి సత్యనారాయణ, ఉపసర్పంచ్ కాసిం, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, సిపిఐ నాయకులు గుగులోత్ కృష్ణ, మంచాల వెంకటేశ్వర్లు, ఆలం రాఘవేంద్రరావు, ఉడుత ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# పామాయిల్ రైతుల జీవితాలలో వెలుగులు నింపిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

-పామాయిల్ పంట సాగుకు అధిక ప్రాధాన్యత..
- సరికొత్త మేలుకోవలతో పామాయిల్ పంటకు ఊపిరి పోసిన రైతు బాంధవుడు తుమ్మల..
-తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి....ప్రశాంశ.





దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) ఆయన 45 సంవత్సరాల రాజకీయ జీవితంలో ప్రతి అడుగులో అభివృద్ధికి బాటలు వేసుకుంటూ.. తనను నమ్ముకున్న బడుగు బలహీన ప్రజలకు నేనున్నానంటూ పల్లె గ్రామాలను సైతం అన్ని వసతులతో తీర్చిదిద్దిన ప్రజా నాయకుడు.. పామాయిల్ రైతుల జీవితాలలో వెలుగులు నింపిన రైతు బాంధవుడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అని తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ప్రశంసించారు. ఈ సందర్భంగా ఫామ్ ఆయిల్ రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పామ్ ఆయిల్ పంటను తెలంగాణ జిల్లాలలో సాగు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి రైతులకు అన్ని వసతులు ఏర్పాటుచేసిన ఘనత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దని ఆయన పేర్కొన్నారు. ఇటీవల ఫామ్ ఆయిల్ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన పలు శుభ సూచనలను ఆయన రైతులకు తెలియజేశారు. క్రూడ్ పామ్ ఆయిల్ (సిపిఓ) అంతర్జాతీయ ధరలు పెరుగుదలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చొరవతో 2026 ఫిబ్రవరి నెలకు గాను ఆయిల్ ఫామ్ గెలలు ధర టన్నుకు 21,456 గా నిర్ణయించబడిందని తెలిపారు. ఈ క్రమంలోనే సంవత్సరం జనవరి నెల ధర 12,534 తో పోలిస్తే ఘణనీయమైన ధరలు పెరిగాయని ఇది రైతులకు ప్రత్యక్ష లాభదాయకం అని అన్నారు. ప్రస్తుత ధరల ప్రకారం ఒక టన్నుకు సుమారు రూ 1,090/ అదనపు లాభం రైతులకు అందుతుందని ఇది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం సుమారు 70 లక్షల ఎకరాలలో పామ్ ఆయిల్ సాగు విస్తరించిందని 1992 సంవత్సరం నుండి ఇప్పటివరకు 2.90 లక్షల ఎకరాలకు పైగా విస్తరించడం గర్వకారణం అని ఆయన హర్షం వ్యక్తం చేశారు. 15,024. మంది రైతులు 68,600 ఎకరాలలో సాగు చేస్తూ స్థిరమైన ఆదాయాన్ని పొందుతున్నారని ఆయన అన్నారు.రాష్ట్ర సగటు ఆయిల్ ఎక్స్ట్రాక్షన్ రేటు (ఓయిఆర్ )20,01% గా ఉండటం రైతుల ఉత్పాదకత మెరుగుదలను సూచిస్తుందని అన్నారు దేశంలో ఉత్పత్తి అయ్యే పామాయిల్‌లో98% వాటా తెలంగాణ రాష్ట్రానిది కావడం తెలంగాణ రాష్ట్ర రైతుల కృషికి నిదర్శనం అని అన్నారు. ఈ దిశలోనే పంట దిగుబడి కి వచ్చినప్పుడు పూర్తిస్థాయిలో 25-30 సంవత్సరాల వ్యవధిలో ఎకరానికి సుమారు 1,50,000 వరకు వార్షిక ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపారు.ఆయిల్ ఫామ్ సాగులో మార్కెట్ ధరలు రైతులపై పడకుండా కోత నుండి మిల్లుకు రవాణా వరకు రాష్ట్ర ప్రభుత్వం మరియు ఆయిల్ ఫెడ్ సమన్వయం చేస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం రైతే రాజు అన్న నినాదాన్ని కార్యరూపం దాల్చిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణ ధర స్థిరీకరణ, రైతుల ఆదాయ వృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయాలు రైతులు ఆర్థిక స్థిరత్వానికి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడతాయన్నారు.. ఆయిల్ ఫామ్ సాగు ద్వారా రైతుల కుటుంబాలలో పుష్కలంగా ఆర్థిక అభివృద్ధి కలిగి దీర్ఘకాలిక ఆదాయం కుటుంబాల భరోసా సాధ్యమవుతుందని తెలిపారు కాబట్టి ఆయిల్ ఫామ్ సాగును మరింత విస్తరించేలా చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు తెలంగాణ ఆయిల్ ఫెడ్ అందించే సౌకర్యాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి రైతులను కోరారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) -నేడు కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు.ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## కొయ్యడా రాజేశ్వరి కి ఘన సత్కారం



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) - సింగరేణి లో గత 32 సంవత్సరాలు గా అవిశ్రాంతంగా సేవలు అందించి ఇటీవల పదవీవిరమణ పొందిన నాగయ్యగడ్డ వాస్తవ్యులు కొయ్యడా రాజేశ్వరి ని 17వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దాట్ల సందీప్ కుమార్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ ఇన్నేళ్ళు సింగరేణి లో నిబద్ధత, నిజాయితీ తో పని చేయడం సులభమైన విషయం కాదనిఅన్నారు. వీరి విశ్రాంతి జీవితం పూర్తి ఆరోగ్యం తో ఆనందదాయకం జీవించాలని కోరుకుంటునట్టు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బత్తిని రాజశేఖర్, దాట్ల శ్రావణ్ కుమార్, నిమ్మల కార్తిక్, బాస్కుల వెంకటేష్, ఎ వి నరేష్, మహిళ నాయకులు సుజాత, లక్ష్మీ,తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరులకు ఎమ్మార్పీఎస్ ఘన నివాళి

మణుగూరు రూరల్,సూర్య(మేజర్ న్యూస్)-మణుగూరు మండలం బాపనకుంట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్మరణ మహోత్సవం సందర్భంగా ఎస్సీ వర్గీకరణ కోసం అశువులు బాసిన మాదిగ అమరవీరులకు ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు కొమ్ము హుస్సేన్ మాదిగ నివాళులర్పించారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో అమరులైన వారి పోరాటమే 59 కులాల జీవితాల్లో వెలుగులు వచ్చాయన్నారు. ప్రాణాలు అర్పించిన వారి త్యాగాలు మరవలేనివాని కొనియాడారు.కార్యక్రమంలో చిట్యాల రజిత మాదిగ సీనియర్ నాయకులు ఉసికెల కొండయ్య మాదిగ ,చెక్కా రమేష్ మాదిగ, గంగపురి మోహన్ రావు మాదిగ తేలే కృష్ణ మాదిగ,జింకల శీనుమాదిగ తదిరులు పాల్గొన్నారు.



## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

-జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో ఇఫ్తార్



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ )-కొత్తగూడెం పట్టణంలోని మధుర బస్తీలో ఆదివారం సాయంత్రం జమాతే ఇస్లామీ హింద్ కొత్తగూడెం శాఖ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరై, ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి, సోదరభావానికి నిలువుటద్దాలని, అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి పండుగలు జరుపుకోవడం సంతోషదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జమైత్ ఇస్లామీ హింద్ నాయకులు, మైనార్టీ సంఘాల ప్రతినిధులు జహంగీర్, నయీం ఖురేషి, అబిద్ హుస్సేన్, దస్తగిరి, తాజుద్దీన్'లతో పాటు ప్రముఖ నాయకులు ఎర్ర లింగేశ్వర్, మద్దెల శివకుమార్, జర్పుల ఉపేందర్ తదితరులు ఈ వేడుకలో పాలుపంచుకున్నారు.



## అనునిత్యం ప్రజా శ్రేయస్సే జూపల్లి ధ్యేయం

-సమస్యలపై స్పందన...

-సమర్థ నాయకత్వం సత్వర సమస్యల పరిష్కారం

అశ్వారావుపేట టౌన్ సూర్య మేజర్ న్యూస్)- ఒకటో వార్డులో ప్రజల సమస్యల పరిష్కారానికి మున్సిపాలిటీ చైర్ పర్సన్ జూపల్లి శశికళమ్మ ముందుండి నాయకత్వం వహిస్తూ సమస్యలు తెలుసుకుని వెంటనే చర్యలు చేపడుతున్నారు. ప్రజల ఇబ్బందులు తొలగించడమే లక్ష్యంగా ప్రతి అంశాన్ని దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.వైస్ చైర్ పర్సన్ జూపల్లి రమేష్ బాబు ప్రజలతో కలిసి సమస్యల పరిష్కారానికి కదిలి అధికారులతో సమన్వయం చేస్తూ సెలవుదినాన కూడా సేవలందించారు. ముఖ్యంగా విద్యుత్ సమస్యలపై వెంటనే స్పందించి విద్యుత్ శాఖ అధికారులతో స్వయంగా చరవాణి ద్వారా మాట్లాడి సమస్యను పరిష్కరించడం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది.ఒకటో వార్డు కౌన్సిలర్ అభ్యర్థి దేరంగుల ప్రసాదు కూడా ప్రజల సమస్యలపై నువ్వు సైతం అంటూ ముందుకొచ్చి ప్రజలతో కలిసి సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా కృషి చేస్తున్నారు. ప్రజల మధ్య ఉండి సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.మాటలకే కాదు... పనులకే ప్రాధాన్యం..ప్రజల కోసం ఎప్పుడూ ముందుండే నాయకత్వానికి ప్రజలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.



సూర్య
www.suryaa.com
సోమవారం 02 మార్చ్ 2026

# వెలుగు మట్ల బాధితులలో అర్హులకు అండగా ఉంటాం.....

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
**-మార్చి 15 నాటికి వెలుగుమట్ల బాధితులలో అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు**
**-వెలుగుమట్ల భూదాన్ బాధితులతో చర్చించి మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి పొంగులేటి**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
వెలుగుమట్ల భూదాన్ భూములలో ఉన్న ఆక్రమణల తొలగింపులో నిరాశ్రయానికి గురైన అర్హులైన పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి భరోసా కల్పించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం కలెక్టరేట్ లో వెలుగుమట్ల బాధితులతో చర్చించి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో కొందరు ప్రైవేట్ వ్యక్తులు డబ్బులు వసూలు చేసినట్లు తమకు సమాచారం వచ్చిందని, బాధితులు ఎవరికైనా డబ్బులు ఇస్తే తమకు సమాచారం అందించాలని అన్నారు. వెలుగుమట్ల భూదాన్ బాధితులలో అర్హులైన పేదలకు వారి సొంత ప్రాంతంలో ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి భరోసా కల్పించారు. వెలుగుమట్ల అంశాన్ని కొందరు రాజక ీయాలకు వాడుతున్నారని, తాము ఈ అంశాన్ని కేవలం పేదల కోణంలోనే చూస్తున్నట్లు తెలిపారు. పేదలకు ఎట్టి పరిస్థితుల్లో ఇందిరమ్మ ప్రభుత్వంలో అన్యాయం జరిగే ప్రసక్తే ఉండదన్నారు. వెలుగుమట్ల ప్రభుత్వ భూదాన్ భూముల ఆక్రమణలో తప్పు ఒకరు చేస్తే, శిక్ష మరొకరికి వచ్చినట్లు కొంతమంది బాధితులు తెలియక అక్కడ ఇండ్ల పట్టాలు పొందామనే భ్రమలో ఇండ్లు కట్టుకున్నారని మంత్రి అన్నారు.వెలుగుమట్ల సంఘటనలో బాధితులు ఎప్పటినుంచి ఇక్కడ ఉంటున్నారు, ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయో అధికారులతో క్షుణ్ణంగా విచారణ చేయించి నిరుపేదలకు తప్పనిసరిగా న్యాయం చేస్తామని అన్నారు. వెలుగుమట్ల భూదాన్ భూములలో కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఇందిరమ్మ ఇళ్లు తీసుకున్నవాళ్లు కూడా ఉన్నట్లు తెలుస్తోందని, అటువంటి వారికి కాకుండా మిగిలిన అర్హులైన పేదలందరికీ ఖమ్మం పరిసర ప్రాంతాల్లో, సంబంధిత బాధితుల సొంత ప్రాంతాల్లో ఇంటి స్థలం ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. బాధితులు వెలుగుమట్ల ఇంటి స్థలం కోసం ఎవరికి డబ్బులు ఇచ్చారో నిర్భయంగా పోలీసు అధికారులకు చెప్పాలని, ఆ డబ్బులు కూడా బాధితులకు వచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. వెలుగుమట్ల బాధితులకు ఇచ్చే ఇండ్ల దగ్గర అంగన్వాడీ కేంద్రం, పాఠశాల, త్రాగు నీరు, విద్యుత్ సౌకర్యం, మౌళిక వసతులు కల్పిస్తామని అన్నారు.పేద ప్రజల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని, గత పాలకులు వెలుగుమట్ల బాధితులకు పట్టాలు పంపిణీ చేయని కారణంగానే నేడు





కూల్చివేతలు జరిగాయని మంత్రి అన్నారు. ప్రతి అంశాన్ని రెచ్చగొట్టే ధోరణితో చూడవద్దని తెలిపారు. మార్చి 15 నాటికి అర్హులైన పేదలకు తప్పనిసరిగా ఇళ్లస్థలాలు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించి వెలుగుమట్ల సంఘటన బాధితులకు న్యాయం చేయడానికి తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. మంత్రి వివరణ అనంతరం వెలుగుమట్ల బాధితులు దళారులకు ఎలా డబ్బులు ఇచ్చి మోసపోయామో మీడియా ప్రతినిధుల ఎదుట వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు, వెలుగుమట్ల బాధితులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నివారణాత్మక పోలీసింగ్‌పై దృష్టి: తెలంగాణ రాష్ట్ర డీజిపి శివధర్ రెడ్డి

**-సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాల మూలాలపై దృష్టి, సరిహద్దు రాష్ట్రాల నుంచి ఇసుక అక్రమ రవాణా పూర్తిస్థాయిలో కట్టడి**
**-పోలీస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, పోలీస్ గృహ భవనాలను ప్రారంభించిన డిజిపి**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
నివారణాత్మక పోలీసింగ్‌పై దృష్టి సారించాలని తెలంగాణ రాష్ట్ర డీజిపి బి. శివధర్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లాలో పర్యటన సందర్భంగా ఆదివారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు చేరుకున్న రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ముందుగా సాయిధ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. మల్టీ జోన్ ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతంపలికారు. పోలీస్ హెడ్ క్వాటర్స్ లో నిర్మించిన పోలీస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అదేవిదంగా అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన పోలీస్ గృహ భవనాలను మల్టీ జోన్ ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి తో కలసి డిజిపి ప్రారంభించారు.పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా నిర్మించిన పోలీస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, పోలీస్ ఫ్యామిలీ గృహ భవనాలను పరిశీలించారు. టెన్నిస్, పికిల్ బాల్, షటిల్ కోర్ట్, నిర్మిస్తున్న ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ద్వారా పోలీస్ సిబ్బంది, పోలీస్ పిల్లలను ఉత్తమ క్రీడాకారులను చేయడం లక్ష్యంగా నిర్మితమైతుందని అన్నారు. అదేవిదంగా నిత్యం విధినిర్వహణలో ఉండే తెలంగాణ పోలీస్ సిబ్బంది కుటుంబాలకు మెరుగైన వసతి కల్పించడం ద్వారా పోలీస్ సిబ్బంది పనితీరును మరింత మెరుగుపరచే ఉద్దేశంతో జిల్లా కేంద్రంలో అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన పోలీస్ గృహ భవనాలను నిర్మించామని డిజిపి తెలిపారు. అనంతరం పోలీస్ శిక్షణ కేంద్రంలో పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశంలో పాల్గొని జిల్లా వ్యాప్తంగా నేర గణాంకాలు, ముఖ్య కేసుల దర్యాప్తు పురోగతి, శాంతి భద్రతా చర్యలు, మహిళలు, శిశువుల భద్రత, సైబర్ నేరాల, రోడ్డు ప్రమాదాలు, మాదకద్రవ్యాల నియంత్రణ, ఇసుక అక్రమ రవాణా పై చేపడుతున్న చర్యలు, పలు అంశాలపై విస్తృత సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా డీజిపి మాట్లాడుతూ..తెలంగాణ పోలీసుశాఖకు దేశంలోనే మంచి పేరుందని, ఇతర రాష్ట్రాలతో పోల్చితే నేరాల నియంత్రణలోనూ.. సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలోనూ ముందువరుసలో ఉన్నామని తెలిపారు. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల మరణాలు, మాదకద్రవ్యాలు...ఇప్పుడు తెలంగాణ సమాజం ముందున్న పెనుసవాళ్లని వీటి నియంత్రణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంస్థలు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్బీ), ఈగల్ దేశంలోనే అత్యున్నతంగా పనిచేస్తున్నాయని అన్నారు. డ్రగ్స్ ముఠాలు తెలంగాణ నుండి వెళ్లిపోయేలా చేయడంలో కీలకంగా వ్యవహరించిందన్నారు. “పదేళ్లుగా సైబర్ నేరాలు గణనీయంగా పెరుగుతున్నాయని, ఇది సాధారణ సమస్య కాదని పేర్కొన్నారు. స్వీయ అవగాహనతోనే సైబర్ మోసాలకు కళ్లెం వేసేందుకు ఇంటి గుమ్మం వద్దకు ప్రచారాన్ని తీసుకెళ్లాలనే లక్ష్యంతో హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ రూపొందించిన ‘సైబర్ సింబా’ కార్యక్రమం జిల్లాలో అమలు చేయడం ద్వారా సైబర్ నేరాల నివారణ చర్యలు చేపట్టాలన్నారు.రోడ్డు ప్రమాదాలు తీవ్ర సమస్యగా మారుతోందని, రోడ్డు ప్రమాదాల విషయంలో దారుణమైన రికార్డులు నమోదు అవుతున్నాయని, ప్రతి సంవత్సరం వేలాది మంది యువత మరణిస్తున్నారని, ఇది తీవ్ర ఆందోళనకరమైన సమస్య అని అన్నారు. ఇంటి నుండి బయటకు వెళ్లిన వ్యక్తులు సురక్షితంగా ఇంటికి చేరాలని లక్ష్యంతో చేపట్టిన అరైవ్ అలైన్ కార్యక్రమాన్ని ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఇప్పటికే రోడ్డు ప్రమాదాలపై సీరియస్ దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ‘ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక’ కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని కూడ అన్ని శాఖల సమన్వయంతో ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సంకల్పంతో మార్చి 25 నుండి 31 వరకు అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహిస్తునట్లు తెలిపారు. మాదకద్రవ్యాల రవాణాను ఏమాత్రం సహించబోమని, గంజాయి వంటి మాదకద్రవ్యాలపై తనిఖీలు, నిఘా పెరగటంతో







ముఠాలు ప్రత్యామ్నాయ మార్గాలలో వెళ్లేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, కట్టడి చేసేందుకు ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు.బేసిక్ పోలీసింగ్, చట్టాలపై లోతైన అవగాహన కోసం దృష్టి పెట్టాలని, పోలీస్ స్టేషన్ రికార్డు నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని, దర్యాప్తు నాణ్యతను మరింత మెరుగుపరచాలని, ప్రజలకు వేగంగా న్యాయం అందించేలా పోలీసు యంత్రాంగం మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ జిల్లా నేర ధోరణులు, పెండింగ్ కేసుల స్థితి, ముఖ్య విచారణల పురోగతి, నేర నియంత్రణకు అమలు చేస్తున్న ప్రత్యేక చర్యల వివరాలు డీజీపీకి వివరించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు ప్రసాద్ రావు, రామానుజం, కుమారస్వామి, విజయబాబు ఏసీపీ రమణమూర్తి, తిరుపతి రెడ్డి,సారంగపాణి, శ్రీనివాసులు, మహేష్, సర్వర్, సత్యనారాయణ, ఫణిందర్, సుశీల్ సింగ్, నర్సయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సైనిక్ స్కూల్ ఫలితాల్లో 'ఆజాద్' ప్రభంజనం..

-యాభై మంది పరీక్ష రాస్తే 45మంది క్వాలిఫై
-అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్న ఏకైక సెంటర్...
-గత సంవత్సరం స్టేట్ మూడో ర్యాంక్ సొంతం....
-జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు
-కైవసం చేసుకున్న విద్యార్థులకు సన్మానం....
-హర్షం వ్యక్తం చేసిన ఆజాద్ యాజమాన్యం....
-కోచింగ్ సెంటర్లో మిన్నంటిన సంబరాలు...

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఫలితాల్లో కూసుమంచి కేంద్రంలో నిర్వహించబడుతున్న ఆజాద్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు కోచింగ్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ అకడమిక్ డీన్ అజహరుద్దీన్ మహ్మద్ తెలిపారు.

శుక్రవారం రాత్రి విడుదలైన ఫలితాలలో తమ కోచింగ్ సెంటర్ నందు కోచింగ్ పొందిన 50మంది విద్యార్థులలో 45మంది అర్హత సాధించారని



తెలిపారు. గత సంవత్సరం రాష్ట్రస్థాయిలో మూడవర్యాంక్ సాధించి ప్రభంజనం సృష్టించిన ఆజాద్ విద్యార్థులు ఆనందం మరువకముందే మళ్లీ తామేంటో నిరూపించి అత్యధికమంది క్వాలిఫై కావడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.

**మిన్నంటిన సంబరాలు..**

తమ కోచింగ్ సెంటర్ నందు శిక్షణ పొందిన విద్యార్థులు 45మంది అర్హత సాధించడంతో పాఠశాల ఆవరణంలో మిఠాయిలు పంచుకుని, పటాకులు కాల్చి తల్లిదండ్రులు, కోచింగ్ సెంటర్ యాజమాన్యం, ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డీన్ అజహరుద్దీన్ మాట్లాడుతూ గత సంవత్సర ఫలితాల్లో కూడా అద్భుతమైన ప్రదర్శనతో నవోదయ 30 సీట్లు, ఏకలవ్య 14 సీట్లు, రాష్ట్రస్థాయిలో స్టేట్ సైనిక్ మూడో ర్యాంకు, వందలోపు 14 ర్యాంకులు బ్యాక్ లాగ్ వేకెన్సీ లో 36 సీట్లు సాధించిన ఏకైక సంస్థగా జిల్లాలో ఆజాద్ కోచింగ్ సెంటర్ మాత్రమేనని ఆయన పునరుద్ఘాటిం చారు. ఈ



సందర్భంగా కరస్పాండెంట్ జానిమియా మాట్లాడుతూ గత సంవత్సరం ఫలితాలతో పోలిస్తే, రానున్న ఫలితాలలో ఈ సంవత్సరం ఇంకా మెరుగైన విజయం సాధిస్తామనే విశ్వాసం వ్యక్తపరిచారు. అందుకు నిదర్శనమే ఈ ఫలితాలు అన్నారు. అంతేకాదు మమ్మల్ని నమ్మి మమ్మల్ని ఈ స్థాయికి తీసుకొచ్చిన విద్యార్థి తల్లిదండ్రుల రుణం ఏమిచ్చినా తీర్చుకోలేమని తెలిపారు. ఈ గెలుపునకు కారణమైన విద్యార్థులకు, శ్రమించిన ఉపాధ్యాయ బృందానికి, సహకరించిన తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయులకు సన్మానం చేసి, బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో డీన్ అజహరుద్దీన్ మహమ్మద్, డైరెక్టర్లు ఆజాద్, సబిహా, సయ్యద్ మియా, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉత్సవ భరితంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో గురువులకు ఘన సన్మానం

**-కొక్కిరేణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1981 ...82**

**పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం.**

**తిరుమలాయపాలెం ,సూర్య మేజర్ న్యూస్:-**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని కొక్కిరేణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వివిధ గ్రామాలకు చెందిన ఎస్ ఎస్ సి 1981.. 1982 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 44 వసంతాల సమ్మేళనం సందర్భంగా గురువులకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆదివారం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా తమ జీవితాలకు దిశానిర్దేశం చేసిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దటంలో గురువుల పాత్ర అనిర్వచనీయమని ఈ ఆత్మీయ సమ్మేళనం పెట్టుకోవడానికి చిన్ననాటి విద్యాభ్యాసంలో జరిగిన కష్ట సుఖాలను నెమర వేసుకొని భవిష్యత్తు తరాలకి ఈ జీవితంలో ఎలా ఎదిగారో చెప్పి భవిష్యత్తు తరాలు కూడా విద్య పట్ల చక్కటి శ్రద్ధతో చదివి ముందుకెళ్లే విధంగా ఆత్మీయ సమ్మేళనం ఉపయోగపడాలని ఈ దశలోనే విద్యార్థుల కృషి పట్టుదల నూతన విద్యా విధానంలో విద్యార్థులందరూ అందుకొని ముందుకెళ్లి చక్కటి జీవితాన్ని అనుభవించాలని పూర్వ విద్యార్థులు కోరారు .44 సంవత్సరాల తర్వాత ఒకసారి కలవటం వల్ల ఆరోగ్యరీత్యా మానసిక చైతన్యంలో ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని, పాఠశాల దశలో నేర్చుకున్న అనుభవాలు సుఖాలు అన్నిటిని పేరుపేరునా పంచుకోని ఆనందోత్సాహాలతో కేరింతలు కొట్టారు. సందర్భంగా పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో రిటైర్డ్ ఉపాధ్యాయులు బేబీ చంద్ర మెట్టు అనసూర్య లను పూలమాలలు శాలువలతో సత్కరించి ఘనంగా



సన్మానించారు ఈ సమ్మేళనం కొక్కిరేణి గ్రామపంచాయతీ సర్పంచ్ కర్నాటి రాజేంద్రప్రసాద్ ( శ్రీను) కొక్కిరేణి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్ల సీతారాం రెడ్డి పూర్వ విద్యార్థులు చింతలపూడి శ్రీనివాసరావు, ఎలకొండ బుచ్చిబాబు, ఊడుగు సుధాకర్ రావు నల్లమల్ల వరప్రసాద్ పోటు జోగారావు ఊడుగు రాధా కిషోర్ ఊ డుగు వెంకటేశ్వర్లు బెల్లం మనోహర్ మద్దినేని వెంకటేశ్వర్లు షేక్ యూసుఫ్ ఎక్కిళ్ళ సూరయ్య మల్లెల ప్రభాకర్ వంగవీటి రాధాకృష్ణ వంగవీటి కాంతారావు మద్దినేని సత్యనారాయణ ఊ డుగు పరిమళ ఊడుగు వెంకటేశ్వర్లు ఊడుగు రాధా కర్నాటి శ్రీను తదితరులు ఆనాటి మొదటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గురువుల సేవలను కొనియాడారు. గురువులు మాట్లాడుతూ విద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి గర్వకారణం అని తెలిపారు ఇలాంటి పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు తరతరాల మధ్య అనుబంధాన్ని మరింత బలపరుస్తాయని అభిప్రాయం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో పూర్వ విద్యార్థులు అందరం ఒక కమిటీగా ఏర్పడి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

**– ముస్లిం సోదరులకు మంత్రి పొంగులేటి రంజాన్ శుభాకాంక్షలు**

**– కూసుమంచిలో ఘనంగా ఇఫ్తార్ విందు**





కూసుమంచి : ,**సూర్య మేజర్ న్యూస్:-**

మత సామరస్యానికి, సోదరభావానికి ఇఫ్తార్ విందులు వేదికలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం కూసుమంచి మండల కేంద్రంలోని శివాలయం రోడ్డులో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహమ్మద్ అలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి మంత్రి విందులో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రంజాన్ పవిత్ర మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ, ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్ (బి), ఖమ్మంలో పేరెంట్స్ కమిటీ సమావేశం

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్ (బి) లో పేరెంట్స్ కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించారు. వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో విద్యార్థుల హాజరు శాతం, క్రమశిక్షణ, విద్యా పురోగతి, ఇటీవల నిర్వహించిన పరీక్షల ఫలితాలు, ఆరోగ్య పరిస్థితులు, హాస్టల్ పరిశుభ్రత, పోషకాహారం నాణ్యత, భద్రతా ఏర్పాట్లపై తల్లిదండ్రులకు వివరించారు. తక్కువ మార్కులు సాధించిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అదనపు బోధన, మార్గదర్శకత్వం అందిస్తామని తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లిదండ్రుల పాత్ర కీలకమని పేర్కొంటూ, ప్రతి నెల కనీసం ఒకసారి హాస్టల్‌ను సందర్శించి పిల్లల చదువు, ప్రవర్తనపై పర్యవేక్షణ చేయాలని విజ్ఞప్తి చేశారు. హాస్టల్ సిబ్బంది తల్లిదండ్రుల సమన్వయంతోనే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించగలరని అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహార మెనూ, వసతి సదుపాయాలు ఇతర సంక్షేమ కార్యక్రమాలపై కూడా చర్చ జరిగింది. సమావేశానికి హాజరైన తల్లిదండ్రులకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో నాలుగో తరగతి సిబ్బంది నరేష్, తిరుపతిరావు, వెంకన్న, శంకర్ తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో తల్లిదండ్రులు విద్యార్థులు హాజరైనారు.


## NAME CHANGE DECLARATION

I, **Shaik Nurjahan Begam,** W/o **Shaik Yakub Jani,** R/o H.No. 2-1-457, Gutta Mallaram, Manuguru (Bhadradri Kotha gudem District), Telangana, hereby declare that I shall henceforth be known as **Shaik Nurjahan Begam** and not as **Shaik Noor Jahan Begam,** which is mentioned in my husbandµs passport. I declare that both the names refer to one and the same person.

# ఎస్సీ వర్గీకరణ విజయం మాదిగ అమరవీరులకు అంకితం

**– ఎమ్మార్పీఎస్ ఉద్యమకారుల పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ**
**– ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కొలిక పోగు**

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....

ప్రాణ త్యాగాధనులైన మాదిగ అమర వీరులు ఎమ్మార్పీఎస్ మిలిటెంట్ ఉద్యమకారులపోరాటాల ఫలితమే ఎస్సి వర్గికరణ అమలని యమార్పి ఎస్ జాతీయ నాయకులు కొలికపోగు వెంకటేశ్వరరావు అన్నారు. పెనుబల్లి మండలం విఎం బంజర్, రామచంద్రా రావు బంజర్, ఉప్పల చిలక, లింగగూడెం, బయ్యన్నగూడెం గ్రామాల్లో మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భ ంగా కొలికపోగు మాట్లాడుతూ... రాజ్యాంగబద్ధంగా అమలవుతున్న ఎస్సీ రిజర్వేషన్లు ఎబిసిడిలుగా వర్గీకరించాలని ఎస్సీ వర్గీకరణ పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించకుండా ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని అన్నారు. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి నమ్మించి మోసం చేసిందని అన్నారు. నాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి మాదిగల ఆగ్రహానికి గురై కాంగ్రెస్ పార్టీ గాంధీభవన్ పై దాడి చేసిన ఘటనలో పొన్నాల సురేంద్ర మాదిగ, దామోదర్ మాదిగ, మహేష్ మాదిగ, భారతి మాదిగలు అమరులయ్యారని వారికి ఘన నివాళులు అర్పించారు. నాటి



అమరవీరుల త్యాగాల ఫలితమే నేటి ఎస్సీ వర్గీకరణ అమలని అన్నారు. నేడు తెలంగాణలో ఎస్సీలకు కొనసాగిస్తున్న 15 శాతం రిజర్వేషన్లను జనాభా నిష్పత్తి ప్రకారం పెంచి అమలు చేయాలని విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో మాదిగ ఉప కులాలకు సరైన ప్రాతినిత్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ మాదిగ అమరవీరులకు ఉద్యమకారులకు అంకితం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కొలికపోగు వెంకటేశ్వరరావుమాదిగ, జజ్జరపు పుల్లయ్య, జిల్లా నాయకులు జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు మాదిగ, ఎం ఈ ఎఫ్ నాయకులు కోట రాజరత్నం, కొలికపోగు ప్రభు, తేళ్ళూరి ఆంజనేయులు, తిరపతియ్య, సింగిశెలా సామ్రాట్, సింగిశెలా కృష్ణ, కొలికపోగు ప్రవీణ్, డొక్కా దుర్గయ్య,తదితరులు పాల్గొన్నారు..

## పెనుబల్లి మండలంలో ఎమ్మెల్యే పర్యటన

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పెనుబల్లి మండలంలో ఆదివారం పర్యటించారు. బయన్న గూడెం గ్రామంలో పులిచెర్ల రమణ నివాసంలోని ఉప్పలమ్మ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం విఎం బంజర్ సప్తపది గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన కరాటే మెమోరియల్ టోర్నమెంట్ ప్రారంభించి ఆమె ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, వియ్యం బంజర్ సర్పంచ్ భుఖ్య ప్రసాద్, పెనుబల్లి సర్పంచ్ బానోతు పాపా, అలుగోజు చిన్న స్వామి, ఈడ కమలాకర్, బొర్రా కోటేశ్వరావు, గోగినేని రమేష్, మేకతొట్టి కాంతయ్య, తాళ్లూరి రవి, దిశ డైరెక్టర్ పోతురాజు కిషోర్, కొండ్రుపాడు సర్పంచ్ గరిమళ్ల వెంకటేశ్వరరావు,దొంతు మాధవరావు, మిట్టపల్లి కిరణ్ కుమార్, కావిటి శ్రీను, ఆచంటి శ్రీను, వంగ గిరిజపతి, మల్లెల రాజా, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగ ఫలితమే వర్గీకరణ

**– ఘనంగా మాదిగ అమరవీరుల సంస్మరణ సభ**

కల్లూరు మార్చి 1( సూర్య న్యూస్)

అమరుల త్యాగ ఫలితమే వర్గీకరణ సాధించామని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు .మార్చి 1 అమరుల సంస్మరణ దినం సందర్భంగా మున్సిపాలిటీ పరిధి శాంతినగర్ లో టౌన్ అధ్యక్షులు ఆదూరి కిరణ్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్మరణ సభ ఘనంగా నిర్వహించారు. శాంతినగర్ ఒకటో వీధిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల చిత్రపటానికి పూలాభిషేకం చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ ఉద్యమం కొరకు పోరాటం చేసి ఈ పోరాటంలో ఎందరో మాదిగ ఉద్యమకారులు ప్రభుత్వ నిర్బంధాలకు దెబ్బలకు ఆత్మ బలిదానాలు జరిగాయని వారి పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ జరిగిందని అందుకే మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం అమరవీరుల సంస్మరణ దినం జరుపుకుంటున్నామని అన్నారు. అమరవీరుల పోరాట ఫలితమే ఈరోజు వర్గీకరణ ఫలాలను మాదిగ బిడ్డలు పొందుతున్నారని వారికి మనం రుణపడి ఉండాలని ఈ



సందర్భంగా అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులర్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు డివి ,కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి రమేష్, ఖమ్మంపాటి వీరస్వామి,ఖమ్మంపాటి శ్రీనివాసరావు,మాతిపోగు రాము, యంగల పెంటయ్య, ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు, గుర్రాల సుధీర్ కుమార్, బొక్కా వెంకటేశ్వర్లు,బొల్లేపోగు కృష్ణ పరిగడుపు రాము, కొండూరి కిరణ్ కుమార్,ఖమ్మంపాటి నాగేశ్వరరావు కొరకొప్పు ప్రసాద్, మల్లాది బసవయ్య,కంచపోగు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లిని దర్శించిన మట్ట దయానంద్

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయ కుమార్ ఆదివారం పెద్దమ్మ తల్లిని దర్శించారు. పెనుబల్లి మండలం నాయకుల గూడెం గ్రామంలో పెద్దమ్మ తల్లి అమ్మవారి తిరునాళ్ల ఉత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరావు, కీసరి శ్రీనివాస్ రెడ్డి, కావిటి శ్రీను, గూడూరు మాధవరెడ్డి, దొంతు మాధవరావు, అలుగోజు చిన్నస్వామి, పోతురాజు కిషోర్, బయ్యనగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం వెలుగుమట్ల బుదాన్ భూముల్లో నివాసం కోల్పోయిన పేదలకు అండగా ఉంటాం..

### మాజీ మంత్రి పువ్వాడ..

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

ఖమ్మం బుదాన్ భూముల్లో ఇళ్లు కట్టుకుని నివసిస్తున్న వారిని అన్యాయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలు కట్టుకున్న ఇళ్లను కూల్చివేసి పేదలను రోడ్డున పడేసిందని వారిని బీఆర్ఎస్ పార్టీ తరపున ఆదుకుంటామని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు హామీ ఇచ్చారు.ఇళ్లు కోల్పోయిన వారిని పరామర్శించడానికి ఖమ్మం వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు వారికి అండగా ఉంటామని బిఆర్ఎస్ పార్టీ తరుపున హైకోర్టులో పోరాడాతామని అవసరమైతే సుప్రీం కోర్ట్ వరకు వెళ్తామని భరోసా ఇచ్చారు.హామీ ప్రకారం ఈరోజు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు బుదాన్ బాధితులను హైదరాబాద్ పిలిపించుకొని బీఆర్ఎస్ హైదరాబాద్ లీగల్ సెల్ వాళ్ళతో మాట్లాడారు.బాధితుల తరపున కోర్టులో పోరాడతామని హామీ



ఇచ్చారు.ఎవరు అధైర్య పడొద్దని బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,లీగల్ సెల్ అడ్వొకేట్ మేకల సుగుణరావు,మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి,బుదాన్ బాధితుల సంఘ నాయకులు దేవాళ్ళ వీరన్న, సంపంగి వెంకటేశ్వర్లు, సంపంగి వెంకటాచలం,బండి శ్రీను,పువ్వాల శ్రీను,జారా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ స్కూల్లో ఘనంగా కల్చరల్ ఫెస్ట్

కల్లూరు మార్చి1 (సూర్య న్యూస్)



మున్సిపాలిటీ పరిధి విజ్ఞాన్ విద్యానికేతన్ స్కూల్ 33 వ వార్షికోత్సవం సందర్భంగా కల్చరల్స్ ఫెస్ట్ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్ ఆధ్వ ర్యంలో గత 33 సంవత్సరాల నుండి పాఠశాలలో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించి జరుగుతుందని, విద్యార్థులు క్రమశిక్షణలో చదువుకొని ఉన్నత స్థానంలో ఉండాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లా డారు. ఈ కార్యక్రమానికి వచ్చిన అతిథులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు నృత్య ప్రదర్శన చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, కౌన్సిలర్లు ఉబ్బన రాంబాబు, బీరెల్లి మాధవ్ ,నాయకులు యాస శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న శ్రీ బాలాజీ బ్రహ్మోత్సవాలు....

## -గరుడ ప్రసాదం పంపిణీ....
## -నేడే స్వామివారి తిరు కళ్యాణమహోత్సవం...



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
మండల కేంద్రమైన ప్రముఖ వైష్ణవాలయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. రెండవ రోజు ఆదివారం అగ్ని ప్రతిష్ట, ధ్వజారోహణం చేశారు. హోమగుండం వెలిగించేందుకు సహజసిద్ధంగా సూర్య క్రాంతితో అగ్నిని పుట్టించి యజ్ఞచార్యులు హోమ గుండాన్ని ప్రారంభించారు. ధ్వజారోహణం కార్యక్రమంలో భాగంగా గరుత్మంతుడికి నైవేద్యంగా పెట్టిన ప్రసాదాన్ని స్వీకరిస్తే సంతానం లేని మహిళలకు పిల్లలు కలుగుతారని విశ్వాసం, ఈ సందర్భంగా సంతానం లేని దంపతులు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయ యజ్ఞచార్యులు ప్రతాపురం గిరిధరాచార్యులు గరుడ ప్రసాదాన్ని పంపిణీ చేశారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని స్వామి వారిని సత్తుపల్లి సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాసరావు, ఇటీవల పాల్వంచ సమీపంలోని గుడిపాడులో నూతనంగా నిర్మించిన శ్రీ మోక్ష వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్ నిర్మాణ దాత ఎన్నారై నల్ల సురేష్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి పూజల అనంతరం స్వామి వారి శేష వస్త్రాలను బహూకరించారు. వారికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. వారి వెంట మాజీ జెడ్పిటిసి భారత లాలమ్మ, శివాలయ చైర్మన్ మల్లెల నరసింహారావు, బాలాజీ ఆలయ మాజీ చైర్మన్ వనమా గాంధీ, మోక్ష వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు, తదితరులున్నారు.





**-నేడే స్వామివారి తిరు కళ్యాణమహోత్సవం**
శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్స వాల్లో భాగంగా సోమవారం రాత్రి 10 గంటలకు స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని, ఆలయ ప్రాంగణంలో ఉన్న కళ్యాణ మండపాన్ని విద్యుత్ కాంతులు, పచ్చిపూలతో అత్యంత సుందరంగా అలంకరిస్తున్నారు. కళ్యాణంలో పాల్గొనే దంపతులు, వీక్షించే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ మేనేజర్ పీవీ రమణ తెలిపారు.

# .ఘనంగా ముగిసిన రెండు రాష్ట్రాల స్థాయి వృషభ రాజుల బండ లాగుడు, బండి పోటీలు, గొర్రె పొట్టేళ్ళ పందెలు

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో వేంచేసి ఉన్న అంకమ్మ తల్లి అక్కమ్మ పేరంటాళ్ళ రామలింగయ్య స్వామి తిరుణాళ్ళ మహోత్సవ సందర్భంగా తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల స్థాయి వృషభ రాజుల బండి పూటి, బండలాగుడు పోటీలను శనివారం ఆలయ పూజారి, దాతలు,కమిటీ సభ్యుల చేతుల మీదుగా ప్రారంభించారు. బండలాగుడు పోటీలో ప్రధమ బహుమతి ఆర్కే బుల్స్ శివకృష్ణ చౌదరి ఆంధ్ర రాష్ట్రం వేటపాలెం బాపట్ల జిల్లా,ద్వితీయ బహుమతి పుచ్చకాయల శేషాద్రి చౌదరి ఎంకేఎం బుల్స్ ఆంధ్ర రాష్ట్రం నాగులప్పలపాడు బాపట్ల జిల్లా,తృతీయ బహుమతి మోదుగుల రామిరెడ్డి జిఎంఆర్ బుల్స్ ఆంధ్ర రాష్ట్రం కొల్లిపర గుంటూరు జిల్లా ,చతుర్ద బహుమతి సుఖవాసి సతీష్ బాబు ఆర్కే బుల్స్ వేటపాలెం, బాపట్ల జిల్లా , పంచమ బహుమతి మేక కృష్ణమోహన్ ఆంధ్ర రాష్ట్రం ముద్దిరాల ప్రకాశం జిల్లా ,షష్టిమ బహుమతి కే.సి. రెడ్డి నంది బ్రీడింగ్ బుల్స్ తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా,సప్తమ బహుమతి జిఎంఆర్ బుల్స్ గుడిబండి. మాధవరెడ్డి పెద్దపరిమి ఆంధ్ర రాష్ట్రం ప్రకాశం జిల్లా, అష్టమ బహుమతి పి.ఎస్.ఆర్ బుల్స్ ఇన్నబోయిన అశ్విన్ యాదవ్ ఆంధ్ర రాష్ట్రం రెంటాల పలన్నాడు జిల్లా,నవమ బహుమతి ఎండ్లూరి విశ్వేశ్వరరావు ఆంధ్ర రాష్ట్రం నందిగామ ఎన్టీఆర్ జిల్లా, దశమ బహుమతి ఆర్వి.యస్ బుల్స్ ఆంధ్ర రాష్ట్రం చిన్నపులిపాక కృష్ణాజిల్లా, అదేవిధంగా బండిపూటి పందెలలో ప్రథమ బహుమతి ఆళ్ల. హరికృష్ణ యాదవ్ ఆంధ్ర రాష్ట్రం పెద్దపుడి బాపట్ల జిల్లా , ద్వితీయ బహుమతి జజ్జర ఎలమంద ఆంధ్ర రాష్ట్రం చెరుకుపల్లి బాపట్ల జిల్లా,తృతీయ బహుమతి జ్ఞాన సాయి దీపక్ చౌదరి ఆంధ్ర రాష్ట్రం చిన్నగంజాం బాపట్ల జిల్లా,చతుర్ద బహుమతి కళ్ళం. విజయలక్ష్మి ఆంధ్ర రాష్ట్రం కళ్ళంవారి పాలెం కృష్ణాజిల్లా పంచమ బహుమతి కంచాల వేదశ్రీలతారెడ్డి ఆంధ్ర రాష్ట్రం పగడం వారి పాలెం బాపట్ల జిల్లా, షష్టిమ బహుమతి పిన్నబోయిన సూర్య అశ్విక్ ఆంధ్ర రాష్ట్రం రెంటాల పలన్నాడు జిల్లా, సప్తమ బహుమతి ఏమినేని లక్ష్మీనారాయణ ఆంధ్ర రాష్ట్రం దమ్ము్మన్నవారిపాలెం బాపట్ల జిల్లా, అష్టమ బహుమతి కొప్పుల హేమలత శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం కోదాడ సూర్యాపేట జిల్లా , నవమ బహుమతి పిన్నబోయిన మణింద్ర యాదవ్ ఆంధ్ర రాష్ట్రం కొత్త మద్దిబోయిన వారి పాలెం బాపట్ల జిల్లా , దశమ బహుమతి ఆర్. వి.ఎస్ బుల్స్ చిన్నపులిపాక ఎన్టీఆర్ జిల్లా ఎడ్లు







గెలుపొందాయి. ఈ పోటీల్లో 34 జతలు పాల్గొన్నట్లు కమిటీ వారు తెలిపారు. ఆదివారం జరిగిన రెండు రాష్ట్రాల అనగా తెలంగాణ,ఆంధ్ర రాష్ట్రాల స్థాయిలో నాటు గొర్రె పొట్టేల పందెల లో ప్రధమ బహుమతి దర్శి.తేజస్విని ఆంధ్ర రాష్ట్రం తొర్లపాడు ఎన్టీఆర్ జిల్లా, ద్వితీయ బహుమతి బెల్లంకొండ. పన్నిష్ ఆంధ్ర రాష్ట్రం చింతలపాడు ఎన్టీఆర్ జిల్లా, తృతీయ బహుమతి గోపాలరావు పెరికలపాడు ఆంధ్ర రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా,చతుర్ద బహుమతి ఇమ్మడి. గోపాల్ తెలంగాణ రాష్ట్రం పెద్ద గోపవరం ఖమ్మం జిల్లా గెలుపొందారు. ఈ పోటీల్లో 10 జతులు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో దాతలు,ఆలయ కమిటీ సభ్యులు శీలం నరేందర్ రెడ్డి, పెద్దమళ్ళ.రాంబాబు, తల్లపు రెడ్డి. వెంకటరెడ్డి, నీలం.రవికుమార్, శీలం.నాగిరెడ్డి, కొప్పుల శివ నాగరాజు యాదవ్, తాళ్లూరి నాగరాజు, వేమిరెడ్డి సత్యనారాయణరెడ్డి, బండి రామకృష్ణ, బండారు శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు,వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా వనమా గాంధీ వివాహ వార్షికోత్సవం....



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ మాజీ చైర్మన్- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వనమా గాంధీ - భారతి దంపతుల 55వ వివాహ వార్షికోత్సవ వేడుకలను ఆర్యవైశ్య మహిళలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆదర్శ దంపతులకు మహిళలు స్వీట్లు తినిపించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు గొళ్ళ రేణుక, దోసపాటి భాగ్యలక్ష్మి, జంగాల వరలక్ష్మి, సువర్ణ లక్ష్మి, జి ఝూన్సీ, పసుమర్తి నాగమణి, వనమా రజిని, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# వలస గిరిజనుడి దారుణ హత్య

## -విచారణ చేపట్టిన పోలీసులు




**మణుగూరు ఆర్ సి/ కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-**
కరకగూడెం మండలంలోని అశ్వాపురపాడు వలస గిరిజన గ్రామంలో శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు వలస గిరిజనుడు అయిన వెంకటేష్ ని రాత్రి నిద్రిస్తున్న సమయంలో దారుణంగా హత్య చేశారు.హత్య తో గిరిజన గ్రామం ఉలిక్కిపడింది. ఉదయాన్నే హత్యని గమనించిన స్థానికులు కరకగూడెం పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడికి చెరుకున్న ఏడూళ్ల బయ్యారం సి.ఐ వెంకటేశ్వర్లు, కరకగూడెం ఎస్ ఐ రావు లు విచారణ చేపట్టారు. హత్యకు గల కారణాలపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. వెంటనే మణుగూరు డి ఎస్పీ రవీందర్ రెడ్డికి సమాచారం ఇవ్వటంతో హత్య జరిగిన ప్రదేశానికి వచ్చి విచారణ చేపట్టారు.



# భానోత్ పృధ్విరాజ్...దివ్యలను ఆశీర్వదించారు

## -ర్ పీ వి జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ....



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఏదులాపురం మున్సిపాలిటీ లోని వంశీకృష్ణ ఫంక్షన్ హాల్ లో బానోతు సత్యనారాయణ.. ప్రమీలల..తనయుడు...పృద్విరాజ్ రిసెప్షన్ వేడుక అంగరంగ వైభవంగా వైభవంగా జరిగింది. ఈ వేడుకకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యసాధిక్ అలీ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భానోత్ వెంకన్న ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపరితల ఖాళీల భర్తీ పట్ల హర్షం

## ఏరియా టిబిజికెయస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)– మణుగూరు ఏరియా పరిధిలోని ఉపరితల విభాగంలో జనరల్ అసిస్టెంట్, ఎలక్ట్రీషియన్ ఖాళీలను గుర్తించి వాటిని కొండాపురం అండర్‌గ్రౌండ్ కార్మికులతో డిప్యూటేషన్ ప్రాతిపదికన భర్తీ చేయాలని స్థానిక యాజమాన్యం విడుదల చేసిన ప్రకటనను ఏరియా టిబిజికెయస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. ఆసక్తి గల అండర్‌గ్రౌండ్ కార్మికుల నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు మార్చి 2వ తేదీ వరకు గడువు ఇవ్వడం సానుకూల నిర్ణయమని ఆయన పేర్కొన్నారు. ఆదివారం పీవీ కాలనీలోని జయశంకర్ సార్ టిబిజికెయస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2025--26 ఆర్థిక సంవత్సరానికి ఏరియాకు నిర్దేశించిన 114 లక్షల 90 వేల టన్నుల ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు అధికారులు, కార్మికులు సమిష్టిగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఖాళీల భర్తీతో అండర్‌గ్రౌండ్ కార్మికులకు మెరుగైన ఆర్థిక ప్రయోజనాలు కలగడంతో పాటు ఏరియా ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాల సాధనకు ఇది దోహదపడుతుందని చెప్పారు.నిర్దేశించిన లక్ష్యాల సాధనలో అనేక సవాళ్లు, ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామ చందర్ దిశా నిర్దేశంతో కార్మికులు అధికారులు సమన్వయంతో ముందుకు సాగుతున్నారని ఆయన పేర్కొన్నారు.ఏరియా జనరల్ మేనేజర్ ప్రణాళికాబద్ధంగా నివేదికలు రూపొందిస్తూ ఏరియా ప్రగతికి కార్మిక సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నారని, కార్మికులకు మెరుగైన ప్రయోజనాలు అందిస్తున్నారని ఆయన తెలిపారు.ఏరియాలో పెండింగ్‌లో ఉన్న సర్వే మజ్దూర్, డంప్ మెన్, ట్రిప్ మెన్, మ్యూచువల్ క్వార్టర్ కౌన్సిలింగ్‌లు, అండర్‌గ్రౌండ్ కార్మికులతో ఉపరితల ఖాళీల భర్తీ వంటి అనేక అంశాలపై టిబిజికెయస్ సంబంధిత అధికారులకు విజ్ఞాపన పత్రాలు అందించగా యాజమాన్యం స్పందించి పరిష్కార మార్గం చూపుతుందని ఆయన తెలిపారు. ఇందుకు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామ చందర్ కు, ఏరియా అధికార ప్రతినిధి రమేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఏరియాలో చైన్ మెన్, అసిస్టెంట్ చైన్ మెన్, చార్జర్ సేఫ్టీ ల్యాంపు తదితర పెండింగ్ ఖాళీలను కూడా త్వరితగతిన భర్తీ చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వరరావు, సుద్దాల సంపత్ కుమార్, దిశెట్టి రమేష్, పి.కె. నాగరాజు, కమటం పరమేష్, బొద్దుల ప్రవీణ్ కుమార్, రాజ్ కుమార్, ఇజ్రాయిల్, మస్తాన్, సాంబార్ రాజశేఖర్, వినయ్ కుమార్ రమేష్ నాయక్, పడ్డం శ్రీనివాస్, చిరుత వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం ఆదర్శనీయం

## వైరా శాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్





లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– గిరిజన లంబాడీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జిఎల్ఎస్ జాక్) ఆధ్వర్యంలో ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ జిఎల్ఎస్ జాక్ చైర్మన్ అధ్యక్షతన లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుండి రైల్వే స్టేషన్ మీదుగా ఎదురుగడ్డ వరకు సంత్ సేవాలాల్ మహారాజ్ శోభయాత్ర ను లంబాడీ సంస్కృతి, సంప్రదాయ నృత్యాల నడుమ ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం లక్ష్మీదేవి పల్లి మండలం ఎదురుగడ్డలో మహా భోగ్ భండారో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైరా శాసనసభ్యులు మళోత్ రాందాస్ నాయక్ పాల్గొన్నారు.సేవాలాల్ చిత్ర పటానికి పూల మాల వేసి లంబాడి సంస్కృతి సంప్రదాయ పద్ధతిలో మహా భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించారు.వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ మన దేశ వ్యాప్తంగా 15 కోట్ల మంది బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు.లంబాడీల ఆదర్శమూర్తి సేవాలాల్ మహారాజ్ జయంతిని దేశ వ్యాప్తంగా తండా తండాలో జరుపుకోవడం హర్షణీయమన్నారు. ప్రతి మండల, జిల్లా కేంద్రాలలో సేవాలాల్ మహారాజ్ గుడిని నిర్మించేలా కృషి చేస్తానని అన్నారు.పార్లమెంట్ భవనంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ప్రతిష్టించేలా కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం జాతర లాగా నిర్వహించాలని కోరారు. సేవాలాల్ మహారాజ్ భావితరానికి ఆదర్శప్రాయుడని, లంబాడీల జీవనస్థితిగతులు తండాల స్థిర నివాసం సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పిన గొప్ప యోధుడని కొనియాడారు .సేవాలాల్ మహారాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించి ఫిబ్రవరి 15వ తేదీన జయంతి మహోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా చేస్తుందని పేర్కొన్నారు.జి.ఎల్.ఎస్ జేఏసీ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో సేవాలాల్ ఆలయం, బంజారా భవన్ నిర్మాణాలకు 5 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని,రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కేంద్రంగా నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోని నిధులు మంజూరు చేయాలని కోరారు.కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్, ఉప మేయర్ మూడ్ గణేష్, లలిత కుమారి పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, మాలోత్ విగ్నేష్ నాయక్, న్యాయవాది రమేష్ నాయక్, వైస్ చైర్మన్ ప్రసాద్ నాయక్ నాగ సీతారాములు, మండే వీర హనుమంత రావు,అర్జున్ రావు, లు హథీరామ్, గడ్డం శ్రీనివాస్, వీరన్న, లావూరి శ్రీనివాస్, ప్రేమ్ చంద్, భోజ్య నాయక్, దేవ్ సింగ్, ఎదురుగడ్డ సర్పంచ్ బట్టు అరుణ్ నాయక్ గారు, ఉప సర్పంచ్ భూక్య జయ జేఏసీ ప్రధాన కార్యదర్శి ధారావత్ సురేష్ నాయక్, వెంకట్ నాయక్, కారుకొండ సర్పంచ్ భారతి బలరాం నాయక్,భట్టు జుంకీలాల్, కృష్ణ,కార్పొరేటర్లు డాక్టర్ స్వప్న, లచ్చిరాం, రతన్ లాల్ ,కుమార్ లాల్,శంకర్, సాయి కృష్ణ, చంటి,నాగరాజు,సురేష్, దుర్గ ప్రసాద్, శంకర్, రమేష్ బాబు, సేవ్య, రవి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు



# ప్రజల సమస్యలు పరిష్కారానికె ప్రజావాణి కార్యక్రమం

–భద్రాచలం మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు...



భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్ ):–భద్రాచలం తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని మండల తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు ఆదివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.. ఉదయం 10. 30 గంటల నుండి ఒంటిగంట వరకు జరుగు కార్యక్రమానికి అన్ని శాఖల మండల అధికారులు హాజరవుతారని ఈ కార్యక్రమం లో ప్రజల యొక్క సమస్యలను సంబంధిత శాఖల అధికారులచే దరఖాస్తుల స్వీకరించి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని అందుకు ప్రజలందరూ తప్పనిసరిగా ఈ ప్రజావాణికి వచ్చి దరఖాస్తులను సమర్పించాలని, మండల ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మార్వో తెలిపారు.

# మాదిగ అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళి

–మాదిగ అమరవీరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ అమలు..

–ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు మేకల లత..

భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)– స్థానిక ఆదర్శనగర్ కాలనీ నందు ఎస్సి రిజర్వేషన్లు వర్గీకరణ కోసం జరిగిన పోరాటంలో తమ విలువైన ప్రాణాలను అర్పించిన మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవం నిర్వహించటం జరిగింది . అమరవీరులకు ముందుగా కొవ్వొత్తులతో నివాళులర్పించడం జరిగింది. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మహాజన మహిళ సమైఖ్య ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు మేకల లత మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన పోరాటంలో మాదిగలు 30 సంవత్సరాల తర్వాత వర్గీకరణ సాధించుకున్నారని, ఈ సాధనలో మాదిగ అమరవీరుల పాత్ర చాలా కీలకమైనదని వారు పేర్కొన్నారు.అమరవీరుల ఆశయ సాధన కోసం ముందుకు సాగుతామని తెలిపారు. అనంతరం ఎంఎంఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులంతా అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు అలవాల రాజా పెరియార్, కొమ్మగిరి వెంకటేశ్వర్లు, కోట ప్రభాకర్, కొప్పుల తిరుపతి, ఉంగుటూరు వీర రాఘవులు, ఈటె అశోక్,నగేష్, గిరిగుంట్ల రామకృష్ణ, మెడ్జర్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఐ.యన్.టీ.యూ.సి ఆధ్వర్యంలో బాలు నాయక్ కు ఘన సన్మానం



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పాల్వంచ 33 వ డివిజన్ శేఖరాంబంజర్ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విజయం సాధించిన బానోత్ బాలు నాయక్ ను ఆదివారం ఐ.యన్. టీ.యూ.సి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఐ. యన్. టీ. యూ. సి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు జలీల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి, ఐయన్టీయూసి కి బాలు చేసిన సేవలను గుర్తు చేస్తూ,కార్పొరేటర్ గా ఇది ఐ.యన్.టీ. యూ సి విజయంగా భావిస్తున్నామని కొనియాడారు. భవిష్యత్ లో ప్రజలకు సేవ చేస్తూ మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమం లో ఐ. యన్. టీ. యూ. సి పాల్వంచ పట్టణ ప్రధాన కార్యదర్శి శనగ రామచందర్ రావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ రాము నాయక్, 33 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సామా నాయక్, కిషోర్ నాయక్, మాలు నాయక్,నరేష్ నాయక్, గడ్డం సుబ్బయ్య,భూక్య దీప్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**-ఐ.యన్.టీ.యూ.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు జలీల్ కు ఘన సన్మానం**

ఐ.యన్.టీ.యూ.సి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శిగా ఏడు సంవత్సరాలు సేవలందించిన జలీల్ ను హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర మీటింగ్ లో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనందున 33 వ డివిజన్ కార్పొరేటర్ బాలు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి, సన్మానించారు. బొకే అందించి, దుశ్శాలువాతో సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ ఐ.యన్.టీ. యూ.సి ప్రధాన కార్యదర్శి శనగ రామచందర్ రావులు ఉన్నారు.

# కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మాదిగలకు తీవ్ర అన్యాయం



**- వానపాకుల రాంబాబు.**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్పొరేషన్ ఎలక్షన్ లో మాదిగల కి తీవ్రంగా అన్యాయం జరిగిందని ధ్వజమెత్తిన రేవంత్ యువసేన అధ్యక్షులు వానపాకుల రాంబాబు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పాల్వంచ ప్రెస్ క్లబ్లో జరిగిన సమావేశంలో వానపాకుల రాంబాబు మాట్లాడారు.పాల్వంచలోని 27 డివిజన్లో ఒక్క డివిజన్లో కూడా మాదిగ సామాజిక వర్గానికి కార్పొరేటర్లుగా నియమించకపోవడం వలన మాదిగల నిర్లక్ష్యం చేయడం వలన కాంగ్రెస్ పార్టీ బలహీన పడిందన్నారు.సిపిఐ పార్టీ మూడు డివిజన్లో మాదిగ సామాజిక వర్గానికి బీఫాములు ఇచ్చి మాదిగల సింపతి పడటం వలన సిపిఐ పార్టీ బంపర్ మెజార్టీతో మేయర్ పదవిని అలంకరించడం జరిగిందన్నారు.ఈ నిర్లక్ష్యం వలన పాల్వంచలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో వలసవాదులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను మాదిగ సామాజిక వర్గాన్ని కించపరుస్తూ అవమానాలకు గురిచేస్తూ పదవులకు పార్టీలకు దూరం పెడుతున్న సందర్భంలో ఈ ఒక ప్రెస్ మీట్ ద్వారా కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి మేధావులకి ప్రజాస్వామ్య వాదులకు మాదిగ సామాజిక వర్గం తరపున ఈ విషయాన్ని తెలియజేస్తున్నట్లు తెలిపారు. కొరకు మాదిగల లావణ్య పట్టా భూములు ఉన్నటువంటి 817 సర్వేనెంబర్ భూమి 727 సర్వేనెంబర్ భూమిలో రేవంత్ నగర్ గా నామకరణ చేసి కాంగ్రెస్ పార్టీ రేవంత్ యువసేన నాయకత్వంలో గుడిసెలు ఏసి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే వరకు కాంగ్రెస్ పార్టీని గద్దలెక్కించే వరకు పోరాడాలన్నారు. ప్రజలకు సూచించిన సందర్భాలు కానీ కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిన తర్వాత వలసవాదులు అగ్రవర్ణాలు ఈ పార్టీలో చేరి సామాజికంగా మాదిగలకు న్యాయం చేయకుండా మాదిగల భూములు గుంజుకున్న భూ కబ్జాదారుల్ని పార్టీలో చేర్చుకొని అవమానాలు పరుస్తూ సామాజిక మాదిగ వర్గాన్ని పార్టీకి దూరం పెడుతున్న సందర్భం ప్రజలు గమనించాలని కోరారు.

# రుక్కమ్మ కుటుంబానికి సుమంత్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో చేయూత

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)- మండలంలోని గుండెపుడి గ్రామపంచాయతీ పరిధి రాంచంద్రపురం గ్రామంలో పూనెం రుక్కమ్మ(గుమ్మస్తా అక్క) ఇటీవల మృతి చెందారు. ఆమె కుటుంబానికి దుద్దుకూరి సుమంత్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో 1 క్వింటా బియ్యాన్ని ఆదివారం అందించారు.ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రుక్కమ్మ కుటుంబానికి చేయూత ఉండి ఆదుకోవడం సంతోషం కలిగించిందని దుద్దుకూరి సుమంత్ అన్నారు.తన సూచనతో సహాయం చేయడానికి ముందుకు వచ్చిన పెద్దలకు, స్నేహితులకు సుమంత్ ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు కాళ్ళూరి వెంకటేశ్వరావు, సొసైటీ మాజీ అధ్యక్షులు కొమ్మినేని కృష్ణమూర్తి,కొమ్మినేని పాండురంగరావు,యండపల్లి చిట్టిబాబు,కాళ్ళూరి ప్రవీణ్,వాడె నర్సింహారావు,ముక్తి లక్ష్మి, ఇర్ప నగేష్, పూనెం నవీన్, భూక్యా తరుణ్, పూనెం సత్యాలు, వెంకన్న పాల్గొన్నారు.



# ఘనంగా అలుగుల కొండయ్య పదవీ విరమణ వేడుక



ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-మండల పరిధిలోని జగన్నాథపురం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్‌లో గత 22 సంవత్సరాలుగా సంస్థలో విశేష సేవలందించిన అలుగుల కొండయ్య పదవీ విరమణ వేడుక ఘనంగా నర్వహించారు. ప్రాంతీయ మేనేజర్ నాగరాజు అధ్యక్షత అధ్యక్షతన ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు క్రాంతి కుమార్ మక్కడ్, బ్రాంచ్ మేనేజర్ డి.సురేష్, సిబ్బంది సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కొండయ్య తన 22 ఏళ్ల సేవా కాలంలో బ్యాంకు అభివృద్ధికి, వినియోగదారుల సేవలకు చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ప్రాంతీయ మేనేజర్ నాగరాజు ఆయన నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావం అందరికీ ఆదర్శమని తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఓ కార్యాలయ సిబ్బంది, ఇతర బ్రాంచ్‌ల సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులతో మొక్కను నాటిన విశ్వామిత్ర చౌహాన్



కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)-జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ తో కలిసి వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో 1368 వ మొక్కను ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్ ఆదివారం నాటారు.ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ మాట్లాడారు. విశ్వామిత్ర చౌహన్ గురించి తాను మీడియాలో చూశానని చిన్న వయసులో పర్యావరణ పరిరక్షణ కొరకు చేస్తున్న సేవలు అమోఘం అని అన్నారు. ప్రతి తల్లిదండ్రులు పిల్లలకు మొక్కల పట్ల అవగాహన కలిగించాలన్నారు. సమస్త మానవాళికి ప్రకృతి జీవనాధారం అని ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, చెట్లను రక్షిస్తే ప్రకృతిని రక్షించినట్లే అని అన్నారు.అనంతరం విశ్వామిత్ర చౌహాన్ ను ఎస్టీ కమిషన్ సభ్యులు శాలువతో సత్కరించి అభినందించారు.

# అక్రమ బొగ్గు రవాణా అడ్డుకట్ట

**-ట్రాక్టర్ స్వాధీనం...ఇద్దరిపై కేసు నమోదు సిఐ.**



అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)- అక్రమంగా బొగ్గు తరలిస్తున్న ట్రాక్టర్‌ను అశ్వాపురం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డీఆర్‌సీసీ నుంచి హెవీ వాటర్ ప్లాంట్‌కు సరఫరా అవుతున్న బొగ్గును దొంగిలించి ట్రాక్టర్ ద్వారా తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో అశ్వాపురం సీఐ గూడ అశోక్ రెడ్డి వెంటనే స్పందించి వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు.తనిఖీ సమయంలో ట్రాక్టర్‌లో సుమారు ఐదు క్వింటాళ్ల బొగ్గు ఉన్నట్లు గుర్తించారు. డ్రైవర్‌ను విచారించగా, మణుగూరు మండలం గూడెం గ్రామానికి చెందిన గోవింద శ్రీనివాస్‌గా గుర్తించారు. అతను గొందిగూడెం గ్రామానికి చెందిన ఉడతనేని శ్రీనివాస్ అనే ఇటుక బట్టీల యజమానికి బొగ్గు తరలిస్తున్నట్లు తెలిపాడు.ఈ ఘటనపై సంబంధిత ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారని ఉపాధి పని ఆపుతారా?



**-పేదల పొట్టకొట్టే విధానాలు మానుకోండి.**
**-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్.**

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన పేదలకు ఉపాధి పనులు ఇవ్వకుండా అపడాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు,ఆదివారం పాల్వంచలో బి.చిరంజీవి అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధి పనికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముడిపెట్టి పేదల పొట్టకొట్టే విధానాలు మానుకోవాలని డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదలకు ఉపాధి లేకుండా చేయడం కోసం కుట్ర పూరితంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసిందన్నారు, వికసిత భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజివిక మిషన్ గ్రామీణ చట్టాన్ని కార్పోరేట్ల ప్రయోజనం కోసం తీసుకువచ్చారని ఆయన విమర్శించారు, గ్రామీణ నిరుద్యోగ నిర్మూలనకు, ఉపాధి గ్యారంటీ ఇచ్చే చట్టాన్ని ఏకపక్షంగా పార్లమెంటు లో ఎటువంటి చర్చ జరపకుండా ఆమోదించడాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు,కార్పోరేట్లకు వందల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించడానికి కేటాయించే నిధుల్లో నలబై శాతం తగ్గించడం సిగ్గు చేటన్నారు.కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలపై దేశ వ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉపాధి కూలీలతో ఆందోళన, పోరాటాలకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలిపారు, పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల వేదింపులు ఆపాలని, బుల్డోజర్లతో కందకాలు త్రవ్వడాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య,బి.చిరంజీవి, శెట్టి వినోద జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, ముదిగొండ రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు యాసా నరేష్, జంగిలి వెంకటరత్నం, అబీద, రావుజ, తేజావత్ వెంకన్న, సోలం నాగరత్నం,గండమాల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ఈపీ ఆపరేటర్స్ సమస్య పరిష్కరించాలి

**- సిఐటియు కి వినతి పత్రం**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- జీకే ఓసిలో పనిచేస్తున్న ఈపీ ఆపరేటర్స్ ను బొగ్గు నిల్వలు లేని కారణంగా డిప్యూటేషన్ పై జేవిఆర్ ఓసికి పంపిన వారిని మరల తిరిగి వికేసిఎంకి తీసుకోవాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్( సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు, కొత్తగూడెం బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈపీ ఆపరేటర్స్ మాట్లాడుతూ జికేఓసిలో బొగ్గు నిల్వలు లేని కారణంగా వి కే సి ఎం పర్మిషన్ వచ్చేంతవరకు 56 మందిని డిప్యూటేషన్ పై సత్తుపల్లి జే వి ఆర్ ఓసిలో పనిచేయాలని కొత్తగూడెం ఏరియా యాజమాన్యం తెలిపిందని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. కాగా ఇచ్చిన హామీ మేరకు సత్తుపల్లి జేవిఆర్ఓసి లో పనిచేస్తున్నామని తెలిపారు. పీకే సీఎం పర్మిషన్ రావడంతో అక్కడున్న యంత్రాలు డంపర్స్, షావెల్స్, కోల్స్, ట్యాంకర్ , గ్రేడర్, ఎస్కార్ట్ , డోజర్స్ వాటి అవసరాన్ని బట్టి మ్యాన్ పవర్ ను ఉపయోగించుకునే క్రమం లో జీకే ఓసి నుండి పంపించిన ఈపి ఆపరేటర్స్ అందరికీ పని కల్పించాలి లేదా సీనియారిటీ ప్రకారం తీసుకోవాలన్నారు. ఈపి ఆపరేటర్స్కు జరిగిన అన్యాయాన్ని గుర్తింపు సంఘం ఏఐటియుసి, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి తో పాటు అన్ని యూనియన్లకు ఇట్టి విషయాన్ని తెలుపుతున్నామని, అందులో భాగంగా సిఐటియు సంఘానికి కూడా వినతిపత్రం ఇస్తున్నామని అన్నారు. మాకు న్యాయం జరిగే విధంగా సిఐటియు నాయకత్వం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి అశోక్, సబ్బని రాజమల్లు , ఎం ఈశ్వర్ రావు, ఏ రంగాచారి పాల్గొన్నారు.

# ఘనంగా మాదిగ మృతవీరుల సంస్మరణ సభ

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల ప్రకారం ఖమ్మం నగర కేంద్రంలో పాత బస్టాండ్ ఎమ్మార్పీఎస్ దిమ్మె ప్రాంగణంలో మాదిగ మృతవీరుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు తూరు గంటి అంజయ్య మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ 32 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం మాదిగ బిడ్డల మిలిటెంట్ పోరాటాలు పలు సందర్భాల్లో వీరోచిత పోరాటాల నడుమ ఎంతోమంది బిడ్డల వీర మరణం ఫలితంగా ఎస్సీ వర్గీకరణ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించుకున్నామన్నారు. మీ లక్ష్యం.... మీ ఆశయ సాధన కొరకు వర్గీకరణ సాధించి ఆ ఫలాలు యావత్ మాదిగ బిడ్డలు అనుభవిస్తున్న తరుణంలో నేడు ఎమ్మార్పీఎస్ పోరాటంలో ఉద్యమ ప్రస్థానం త్యాగాలు పలు సందర్భాల్లో వీరోచిత పోరాటాలువీర మరణం గురించి ఈరోజు స్మరించుకున్నాం మీ మరణాలు వృధా కాలేదు అని మాదిగ బిడ్డల భవిష్యత్తు కొరకు నాంది పలికాయని అన్నారు. భవిష్యత్తులో జరిగే పోరాటాలు ప్రతి మాదిగ బిడ్డ ఉప కులాల బిడ్డలు మందకృష్ణ మాదిగ



వెంట ర్యాలీ అవుతూ,ఒకపక్క ఆత్మగౌరవ ఉద్యమాలు మరోపక్క రాజ్యాధికారం వైపు ప్రయాణం చేయాలని యావత్ మాదిగ ఉపకులాల ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సంస్మరణ కార్యక్రమంలో..... ఏం.ఎస్పీ నగర అధ్యక్షులు తూరు గంటి రాము,నగర నాయకులు,జిల్లా నాయకులు దుద్దెల సైదులు, మరికంటి శేఖర్, మాదాసు గురవయ్య,పగిడి ముక్కుల విజయ్, కుక్కల శ్రీను, కుక్కల రవి, కుక్కల రామకృష్ణ, తగరం వినోద్, బాలశౌరి, గోపయ్య, శ్రీనివాస్, సుందరం, తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి ప్రజాబంధువు గా బడుగు బలహీన వర్గాలకు అండగా మానవత్వాన్ని చాటుకున్న పల్లా కిరణ్

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):



పీడిత ప్రజల నాయకులు, పేదల పక్షపాతి స్వర్గీయ శ్రీ. శే. పల్లా జాన్ రాములు కుమారుడు ప్రముఖ సమాజ సేవకులు, యువ నాయకులు పల్లా కిరణ్ ఆధ్వర్యంలో "ఉచిత మెగా కంటి వైద్య శిబిరం" "రక్తదాన శిబిరానికి" భారీ స్పందనతో విజయవంతమైంది. ఈ శిబిరానికి సుమారు 1000 మందికి పైగా కంటి సమస్యలతో బాధపడుతున్న పేద, మధ్య తరగతి ప్రజలు పాల్గొని, నిపుణులైన డాక్టర్ల తో వైద్యం చేయించుకున్నారు. వీరికి ఉచితంగా కంటికి సంబంధించిన మందులు కళ్ళజోళ్ళు పల్లా కిరణ్ ఉచితంగా అందజేశారు. పల్లా కిరణ్ పిలుపుతో పెద్దఎత్తున దాతలు రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరం లో దాతలు ఇచ్చిన రక్త యూనిట్స్ ని సేకరించి, నిరుపేదలకు ఉపయోగపడే విధంగా పల్లా కిరణ్ గవర్నమెంట్ హాస్పిటల్ కి అందజేశారు. ఈ మెగా కంటి వైద్య శిబిరానికి "వాసన్ ఐ కేర్" నుంచి నిపుణులైన వైద్యులు, సిబ్బంది వారి సేవలను అందించారు. ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా వివిధ వర్గాల ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు ఉదాహరణకు సంవత్సరానికి 2 రెండు సార్లు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించుట, కరోనా సమయంలో 3000 మందికి మామిడికాయ పచ్చడి పంపిణీ, ప్రైవేటు టీచర్స్ పేదలకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ, వరదల సమయంలో నిత్యం అందుబాటులో ఉంటూ వరద బాధితులకు ఆహారం, నీరు, నిత్యవసర సరుకులు బట్టలు పంపిణీ ఇలా అన్ని వర్గాల ప్రజలకు అనేక సందర్భాల్లో అన్న దానాలు, నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు ప్రాథమిక ఉన్నత విద్య కొరకు ఆర్థిక సహాయం. వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు, అనాథ బాలబాలికలకు యువతకు నిత్యం అనేక విధాలుగా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తు అండగా ఉండడం సంతోషంగా ఉన్నదని వ్యక్తం చేశారు.

# సమాజ చైతన్యానికి సాహిత్యం దోహదం

**- ప్రముఖ సాహితీవేత్త మువ్వా శ్రీనివాసరావు**

**- వైభవంగా 'అక్షరాలతోవ' 8వ వార్షికోత్సవ వేడుకలు**

**- కథ, కవిత, వక్తృత్వ పోటీల విజేతలకు పురస్కారాల ప్రదానం**

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):




సమాజ చైతన్యానికి సాహిత్యం దోహదం చేస్తుందని ప్రముఖ సాహితీవేత్త మువ్వా శ్రీనివాసరావు పేర్కొన్నారు. 'అక్షరాలతోవ' సాహితీ సంస్థ ఎనిమిదవ వార్షికోత్సవం ఖమ్మం లోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం 'అక్షరాలతోవ' నిర్వాహకులు నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగింది. తొలుత కథలు, కవితలతో ప్రచురించిన పుస్తకాన్ని, జూలూరుపాడు మండలం పాపకొల్లు ఉన్నత పాఠశాల విద్యార్థి గార్లపాటి కృష్ణ మనోహర్ రచించిన 'ప్రకృతి సాయం' కథల పుస్తకాన్ని మువ్వా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. ఎనిమిది ఏండ్లుగా అక్షరాలతోవ సాహితీసేవ చేయడం అభినందనీయమన్నారు. ఏటేటా పోటీలు నిర్వహిస్తూ కవులను, రచయితలను ప్రోత్సహిస్తున్న అక్షరాలతోవను అభినందిస్తున్నానన్నారు. విద్యార్థులలో సాహితీ బీజాలు నాటడం, వారిలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు పోటీలు నిర్వహించడం, బాల సాహిత్యం పట్ల అక్షరాలతోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్‌కున్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. పోటీలు నిర్వహించడమే కాదు, విజేతలైన కవుల, రచయితల రచనలను ఏటేటా పుస్తకంగా వెలువరించడం గొప్ప విషయంగా భావిస్తున్నానన్నారు. సమాజ వికాసానికి అక్షరాలతోవ చేస్తున్న సాహితీ సేవకు సాహితీవేత్తలందరూ ప్రోత్సాహం అందించాలన్నారు. అనంతరం ప్రముఖ రచయిత్రి పురిమళ్ల సునంద మాట్లాడుతూ... కవిత్రయం చేస్తున్న సాహితీ సేవను అభినందిస్తున్నానని, వారికి ప్రోత్సాహంగా తానెప్పుడూ ఉంటానని పేర్కొన్నారు. పరిశ సీతారత్నం ట్రస్టు వ్యవస్థాపకులు పరిశ పుల్లయ్య మాట్లాడుతూ.. ఎలాంటి లాభాపేక్ష లేకుండా సాహితీ సేవ చేస్తున్న నిర్వాహకులను అభినందిస్తున్నానన్నారు. మునుముందు కూడా వారికి తన ప్రోత్సాహం ఉంటుందన్నారు. ప్రముఖ కథా రచయిత మంత్రిప్రగడ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అక్షరాలతోవ ద్వారా ఎంతోమంది కవులు గుర్తింపు పొందారని, వారిలో తానొకరినని పేర్కొన్నారు. ప్రముఖ రచయిత్రి తాళ్లూరి లక్ష్మి, బాల సాహితీవేత్త సయ్యద్ షఫీ, పొత్తూరి సీతారామారావు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ ప్రసంగించారు. అనంతరం అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన కథల పోటీల విజేతలైన ఎనుగంటి వేణుగోపాల్, పొత్తూరు సీతారామరాజు, డాక్టర్ జడ సుబ్బారావు, మంత్రిప్రగడ శ్రీనివాసరావు లకు అక్షరాలతోవ నగదు పురస్కారాన్ని అందించారు. ఆదివారం అక్షరాభిషేకం పేరుతో వారం వారం నిర్వహించిన కవితా పోటీల విజేతలను ఘనంగా సన్మానించారు. వార్షికోత్సవం సందర్భంగా.. పలు పాఠశాలల్లో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు మెమొంటో, సర్టిఫికెట్ అందజేసి సన్మానించారు. జిల్లాలో కళా రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న కళాకారులు, గాయకులు మూసా, పాగి వెంకన్న, మొగిలి గుణకర్, కెవి చారి, నాగసాయి, మోదుగు గోవింద్, సదానందం, స్వప్నలకు మెమెంటో అందజేసి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అక్షరాలతోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్, రాచమల్ల ఉపేందర్, ప్రముఖ కవులు దిలావర్, పోతగాని సత్యనారాయణ, కన్నెగంటి వెంకటయ్య, గద్దపాటి శ్రీనివాస్, ఐనాల సైదులు, ధరణికోట రమేష్, ఎం.వి రమణ, దేవయ్య, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కోంద్రు బ్రహ్మం, రేళ్ల శ్రీనివాస్, పెద్దోజు నరేష్, ఇబ్రహీం నిర్గుణ్, పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.




అంజలి భారత దేశములోనే గాక ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు అందుకున్న మహానాయకుడు భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి గారి శతజయంతి ఉత్సవాల సందర్భంగా సభను ఏర్పాటు చేసి, 'అటల్ జీ కి అక్షరనీరాజనం' అనే కవితాసంకలనం కూడా వెలువరిస్తున్న ఖమ్మం జిల్లా వాజ్ పేయిశతజయంతి ఉత్సవ కమిటీ వారికి నా హృదయపూర్వక అభినందనలు. స్వర్గీయ వాజ్ పేయి భారత రాజకీయ వినీలాకాశం లో ఓ ధృవతార. విలువలతో నిండిన రాజకీయ వ్యవస్థ కోసం పరితపించిన మనిషి. ఐదు దశాబ్దాలు పార్లమెంటేరియన్ గా, ప్రతి పక్ష నాయకుడిగా, సంక్షోభ సమయంలో భారతదేశ ప్రతినిధిగా, భారత ప్రధానిగా దేశానికి సేవలు అందించిన ధన్య జీవి. పార్టీలకు అతీతంగా ప్రజాక్షేత్రం లో పని చేస్తున్న నాయకులు, కార్యకర్తలు అందరికీ ఆయన జీవితం, వ్యక్తిత్వం ఉదాత్త ప్రేరణను ఇస్తాయి. ఈ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఆ అమరనేత స్మృతికి అంజలి ఘటిస్తూ...... అనివార్య కారణాల వలన రాలేక పోయాను. ఈ శతజయంతి సభ మన ఖమ్మం జిల్లాకు గర్వకారణమని భావిస్తూ, సభ విజయవంతం కావాలని ఆశీస్తూ...

మీ

తుమ్మల నాగేశ్వరరావు

# రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసమే పేదల ఇళ్ల కూల్చివేత

**-రేవంత్ సర్కార్‌ది ప్రజా ప్రభుత్వం కాదు.. ప్రజా వ్యతిరేక ప్రభుత్వం,- ఖమ్మంలో గడ్డపార రాజ్యం.. అర్ధరాత్రి పూట అమానుషంగా పేదల గెంటివేత!**

**- కోర్టు ఆదేశాలు బేఖాతరు.. 4000 మంది పోలీసులతో పేదల గుడిసెలపై దౌర్జన్యం,-మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ధ్వజం**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసమే రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల ఇళ్లను దౌర్జన్యంగా కూల్చివేసిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపురాజు రామచంద్రరావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా వెలుగుమట్ల ప్రాంతంలో ఆశ్రయం కోల్పోయిన భూదాన బాధితులను ఆయన పరామర్శించారు. న్యాయస్థానం ఆదేశాలను ఖాతరు చేయకుండా తెల్లవారుజామున భారీ బలగాలతో చిన్నారులు, వృద్ధులు అని చూడకుండా పేదలను వీధిన పడేయడం దారుణమని మండిపడ్డారు. బాధితులందరికీ అక్కడే నివాస స్థలాలు కేటాయించి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితులు తమ గోడును రామచంద్రరావు ముందు వెళ్లబోసుకున్నారు. గత వారం రోజుల నుంచి ఖమ్మంలో భూదాన యజ్ఞ సంస్థ నిర్వాసితుల ఆక్రందన యావత్తు తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఖమ్మం వెలుగుమట్ల ప్రాంతంలోని భూ కొలత సంఖ్య నూట నలభై ఏడు, నూట నలభై ఎనిమిది, నూట నలభై తొమ్మిది భూముల్లో గత పదిహేను సంవత్సరాలుగా దాదాపు ఆరు వందల పేద కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. పద్దెనిమిది వందల మందికి పైగా నిరుపేదలు కూలి పనులు చేసుకుంటూ పైసా పైసా కూడబెట్టుకుని వంద గజాల చొప్పున స్థలాన్ని ఏర్పాటు చేసుకుని చిన్నపాటి గుడిసెలు నిర్మించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస కనికరం లేకుండా ఆ ఇళ్లను నేలమట్టం చేసిందని రామచంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నత న్యాయస్థానం యథాతథ స్థితి కొనసాగించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆ ఆదేశాలను ఏమాత్రం ఖాతరు చేయలేదని ఆరోపించారు. ఆ పత్రాలు అసలైనవి కావని కుంటి సాకులు చెబుతూ పేదల ఇళ్లపై భారీ యంత్రాలను ప్రయోగించారని మండిపడ్డారు.అనంతరం ఖమ్మం నగరంలోని అంబేద్కర్ భవనంలో తలదాచుకున్న బాధిత కుటుంబాలను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పరామర్శించారు. ఈ కష్టకాలంలో వారికి భారతీయ జనతా పార్టీ పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పక్కనే జాతీయ రహదారి రావడం వల్ల భూమి విలువ పెరిగిందని, అధికార వర్గాలకు అత్యంత సన్నిహితులైన స్థిరాస్తి వ్యాపారులకు ఆ భూములను కట్టబెట్టేందుకే దాడులు చేశారని విమర్శించారు. తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో నాలుగు వేల మంది భద్రతా బలగాలతో దౌర్జన్యంగా నిరుపేదల గూడు చెదరగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. గర్భిణీలు, వృద్ధులు, పసిపిల్లలు, రోగులు అని కూడా చూడకుండా, ఉజ్వల భవిష్యత్తు కోసం పుస్తకాలు చదువుకుంటున్న విద్యార్థులను సైతం అమానుషంగా లాగి బయటపడేశారని ధ్వజమెత్తారు. పేదలు తమ రెక్కల కష్టంతో కొనుగోలు చేసుకున్న నిత్యావసర వస్తువులు, బియ్యం బస్తాలు, కాయగూరలు, పప్పు దినుసులు, పిల్లల చదువుల పుస్తకాలు అన్నీ శిథిలాల కింద కలిసిపోయాయని విచారం వ్యక్తం చేశారు. కనీసం ఆ వస్తువులను బయటకు తీసుకునే అవకాశం కూడా ఇవ్వకుండా వ్యవహరించడం శోచనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



చేతిలో గునపం పట్టుకుని ఏ ఇల్లు కనిపిస్తే ఆ ఇల్లు కూలగొడుతున్నారని రామచంద్రరావు దుయ్యబట్టారు. ఇది ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వం ఏమాత్రం కాదని, పూర్తిగా ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని ధ్వజమెత్తారు.భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ అణగారిన వర్గాల పక్షాన నిలబడుతుందని ఉద్ఘాటించారు. బాధితులకు అదే స్థలంలో వంద గజాల చొప్పున స్థలాలు ఇచ్చి, ప్రభుత్వమే తన సొంత ఖర్చులతో వారికి పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితులకు సంపూర్ణ న్యాయం జరిగే వరకు పోరాటం నిరంతరం కొనసాగుతుందని, ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. భవిష్యత్తులో స్థానిక ప్రజలతో కలిసి భారీ ఎత్తున ఉద్యమిస్తామని పాలకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, జిల్లా ఇంచార్జ్ బద్ద మహిపాల్ రెడ్డి, నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, ఉప్పర్ల శారద, గల్లా సత్యనారాయణ , శీలం పాపారావు, దొంగల సత్యనారాయణ, మందడపు సుబ్బారావు, గుత్తా వెంకటేశ్వర్లు, వీరవల్లి రాజేష్, బండారు నరేష్, నున్న రవికుమార్, విజయరాజు, దొడ్డ అరుణ, రజినీ రెడ్డి, కుమిలి శ్రీనివాస్, రవి రాథోడ్, శ్యామ్ రాథోడ్, ఏలూరి నాగేశ్వరరావు, నీరుకొండ ఉషారాణి, పమ్మి అనిత కందుల శ్రీకృష్ణ, మందా సరస్వతి, శ్రీ రామనేని మనీ , నకిరేకంటి వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

# అణు పరీక్షల ధీశాలి వాజ్‌పేయి

**-ఖమ్మం సభలో వెంకయ్య నాయుడు సంచలన వ్యాఖ్యలు**
**- కులం కంటే గుణమే మిన్న.. విలువల్లేని రాజకీయాలపై మాజీ ఉపరాష్ట్రపతి ఆవేదన,- అమ్మను పరభాషలో పిలిస్తే శవంతో సమానం.. మాతృభాష ప్రాధాన్యతపై ఉద్ఘాటన**
**- తక్షణ ఆహారంతో నిరంతర రోగాలు.. పాశ్చాత్య సంస్కృతిపై యువతకు దిశానిర్దేశం**
**-క్రమశిక్షణే అత్యున్నత పదవులకు సోపానం.. తన రాజకీయ ప్రస్థానాన్ని నెమరువేసుకున్న వెంకయ్య నాయుడు.**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని అద్భుతమైన వక్త, రచయిత, కవి, ప్రజాస్వామ్యవాది, గొప్ప దేశభక్తుడు అని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కొనియాడారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన వాజ్‌పేయి శతజయంతి పుస్తకావిష్కరణ సభలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవుల కోసం పీఠాల కోసం వాజ్‌పేయి ఎప్పుడూ రాజీపడలేదని, ఓటమిని సైతం అత్యంత హుందాగా స్వీకరించిన గొప్ప వ్యక్తిత్వం ఆయన సొంతం అని స్పష్టం చేశారు. స్వచ్ఛమైన మనసుతో దేశ సేవ చేయాలని ఆకాంక్షించిన గొప్ప నాయకుడు ఆయన అని ప్రశంసించారు. వాజ్‌పేయి హయాంలోనే దేశవ్యాప్తంగా స్వర్ణ చతుర్భుజి రహదారుల నిర్మాణం, గ్రామీణ రహదారుల అనుసంధానం, సమాచార ప్రసార రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని గుర్తుచేశారు. ప్రపంచ దేశాల ఆంక్షలను ఏమాత్రం లెక్కచేయకుండా రాజీలేని ధోరణితో పోఖ్రాన్ అణు పరీక్షలు నిర్వహించిన ధీశాలి వాజ్‌పేయి అని ఉద్ఘాటించారు. దేశంలో ఒకే విధానం ఉండాలనే శ్యామప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా కాశ్మీర్‌లో కల్పిస్తున్న ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేయడం ఒక గొప్ప చారిత్రక ఘట్టం అని అభివర్ణించారు. వాజ్‌పేయి పాలనా దక్షత, నిస్వార్థ సేవ నేటి తరానికి ఆదర్శం కావాలని ఆకాంక్షించారు.గతంలో జనసంఘ్, కమ్యూనిస్ట్, కాంగ్రెస్, స్వతంత్ర పార్టీ వంటి రాజకీయ పక్షాలకు ఒక నిర్దిష్టమైన సిద్ధాంతం ఉండేదని, నేటి రాజకీయాల్లో ఆ సిద్ధాంతాలు పూర్తిగా లోపించాయని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు కేవలం అవకాశవాదంతో పక్షాలు మారుతున్నారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. కులము కన్నా గుణము మిన్న అని స్పష్టం చేస్తూ రాజకీయాల్లో కులం, ధనం, మతం, నేరచరిత్ర ఆధారంగా కాకుండా నాయకుడి వ్యక్తిత్వం, సామర్థ్యం, యోగ్యత, ప్రవర్తన చూసి ప్రజలు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ప్రలోభాలకు లొంగకుండా సరైన నాయకులను ఎన్నుకున్నప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని సూచించారు. ప్రస్తుత ప్రసార మాధ్యమాలు కేవలం వివాదాలకు ఇస్తున్న ప్రాధాన్యత సమాజానికి మేలు చేసే మంచి విషయాలకు ఇవ్వడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. సమాజంలో మంచిని ప్రోత్సహించే బాధ్యత పత్రికలదే అని హితవు పలికారు. విలువలతో కూడిన రాజకీయాలు మాత్రమే దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలవని ఆయన విశ్లేషించారు.ప్రతి ఇంట్లో పిల్లలు తప్పనిసరిగా మాతృభాషలోనే మాట్లాడాలని స్పష్టం చేశారు. పరభాషా పదమైన అమ్మను సూచించే ఆంగ్ల పదం వాడితే వస్తుప్రదర్శనశాలలో పెట్టే శవం అని అర్థం వస్తుందని, అమ్మ, నాన్న అని పిలవడంలో ఉన్న కమ్మదనం ఆంగ్ల పదాల్లో ఏమాత్రం లేదని చురకలంటించారు. ఇతర భాషలు నేర్చుకోవద్దు అనడం లేదని, ప్రాధాన్యత మాత్రం కచ్చితంగా ముందు మాతృభాషకే ఇవ్వాలని సూచించారు. మాతృభాష కళ్లు లాంటిదని, పరభాష కళ్లద్దాలు లాంటిదని విశ్లేషించారు. హిందుత్వం అంటే ఒక ఇరుకైన మతం కాదని, ఎవరినీ ద్వేషించని ఒక గొప్ప జీవన విధానం, అత్యంత విశాలమైన సంస్కృతి అని ఆయన వివరించారు. భారతదేశం ఒకప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అత్యధిక వాటాను కలిగి ఉండి విశ్వగురువుగా వెలుగొందిందని, మన దేశం సుదీర్ఘ చరిత్రలో ఎప్పుడూ ఇతర దేశాలపై దండెత్తలేదని గుర్తు చేశారు. భారతీయ సనాతన ధర్మం సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని కోరుకుంటుందని ఉద్ఘాటించారు.తాత్కాలిక రుచుల కోసం పాశ్చాత్య ఆహారపు అలవాట్లకు బానిసలైతే భవిష్యత్తులో నిరంతరం దీర్ఘకాలిక రోగాల బారిన పడక తప్పదని యువతను హెచ్చరించారు. తక్షణమే తయారయ్యే ఆహారం తింటే నిరంతర రోగాలు వస్తాయని, సహజసిద్ధమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. నిత్యం యోగా, సూర్య నమస్కారాలు చేయడం ద్వారా శారీరక ధారుఢ్యాన్ని పెంచుకోవాలని కోరారు. ఆధునిక సాంకేతికత ఎంత పెరిగినా కృత్రిమ మేధస్సుకు మానవ మేధస్సు, భావోద్వేగాలు ఉండవని, దాని పరిమితులు తెలుసుకొని వాడుకోవాలని తెలిపారు. సమాచార సాంకేతికతను మానవళి అభివృద్ధి కోసం వాడుకోవాలి తప్ప వినాశనానికి కాదని స్పష్టం చేశారు. పిల్లలు దూరదర్శిని, చరవాణులు విపరీతంగా చూడటం వల్ల అనేక అనర్థాలు వస్తాయని, వాటి వాడకాన్ని కచ్చితంగా నియంత్రించాలని తల్లిదండ్రులకు సూచించారు. శారీరక శ్రమ లేకపోవడం వల్లే అనేక రుగ్మతలు దరిచేరుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.తన జీవితం ఒక సాధారణ రైతు కుటుంబం నుండి ప్రారంభమైందని, చిన్న వయసులో ఆటలు ఆడటానికి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శాఖకు వెళ్ళడం ద్వారా తనలో క్రమశిక్షణ, దేశభక్తి మొలకెత్తాయని ఆయన తన గతాన్ని నెమరువేసుకున్నారు. వాజ్‌పేయి, అద్వానీ లాంటి గొప్ప నాయకుల మార్గదర్శకత్వంలో పనిచేశానని తెలిపారు. సాధారణ రాజకీయ కార్యకర్త స్థాయి నుండి మంత్రిగా, జాతీయ అధ్యక్షుడిగా, అత్యున్నతమైన భారత ఉపరాష్ట్రపతి పదవిని అధిరోహించానంటే దానికి ప్రధాన కారణం కేవలం క్రమశిక్షణ, వ్యవస్థ అందించిన ప్రోత్సాహమే అని వినయంగా తెలియజేశారు. నిరంతరం నేర్చుకునే తపన ఉంటే ఎంతటి ఎత్తైనా ఎదగవచ్చని, యువత



కూడా అదే బాటలో నడవాలని ఆయన దిశానిర్దేశం చేశారు. పత్రికా విలేకరులు కూడా సమాజ హితం కోరే వార్తలు రాయాలని కోరారు. ఇటువంటి అద్భుతమైన కార్యక్రమాన్ని ఖమ్మం పట్టణంలో ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపు రాజు రామచంద్రరావు మాట్లాడుతూ నేటి రాజకీయ వాతావరణంపై ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయిని అన్ని రాజకీయ పక్షాల నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. వాజ్‌పేయి మాటలు, ప్రసంగాల స్ఫూర్తితో ఎంతో మంది యువత రాజకీయాల్లోకి, సాహిత్యంలోకి వచ్చారని తెలిపారు. నాడు దూరదర్శన్‌లో వాజ్‌పేయి ప్రసంగాలను ప్రజలు ఎంతో ఆసక్తిగా చూసేవారని గుర్తుచేశారు.ఒక ప్రతిపక్ష నాయకుడిగా, చట్టసభల సభ్యుడిగా, ప్రధానమంత్రిగా ఎలా ఉండాలో వాజ్‌పేయి దేశానికి చూపించారని రామచంద్రరావు కొనియాడారు.

తాను శాసనమండలి సభ్యుడిగా ఎన్నికైనప్పుడు సభలో అసభ్య పదజాలం వాడకూడదని, సభా వేదిక వద్దకు వెళ్లకూడదని వెంకయ్య నాయుడు, వి. రామారావు తనకు సూచించారని తెలిపారు. నేటి రాజకీయాల్లో ఆరోగ్యకరమైన విమర్శలకు బదులు బూతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. శాసనసభలలో వస్తువులు పగులగొట్టడం, బట్టలు చించుకోవడం లాంటివి చేస్తున్నారని, తెలంగాణలో ఈ బూతుల సంస్కృతి పోవాలని హితవు పలికారు. వాజ్‌పేయి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో అప్పటి ప్రధాని పి.వి. నరసింహారావు కాశ్మీర్ సమస్యపై మాట్లాడేందుకు ఆయనను ఐక్యరాజ్యసమితికి పంపడం మన దేశ ప్రజాస్వామ్య గొప్పతనానికి నిదర్శనం అని ప్రశంసించారు. వాజ్‌పేయి ఒక గొప్ప కవి అని, ఆయన రాసిన గీతాలను ప్రముఖ గాయకుడు జగ్జీత్ సింగ్ పాడారని గుర్తుచేశారు. కవితా సంకలనాన్ని తీసుకువచ్చిన ఖమ్మం వాసి వెంకటేశ్వరరావును ప్రత్యేకంగా అభినందించారు. వాజ్పేయి శతజయంతి ఉత్సవ కమిటీ జిల్లా అధ్యక్షులు దుద్దుకూరి వెంకటేశ్వరరావు, మందడపు ప్రభాకర్ రెడ్డి, లతోపాటు కార్యక్రమంలో సామాజిక సమరసత జాతీయ కళా విభాగం కన్వీనర్, రిటైర్డ్ ప్రొఫెసర్ అప్పల ప్రసాద్ జి, ప్రొఫెసర్ కసిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి , కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి భాస్కరరావు జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

